# సమస్త ప్రక్షాళనం

ధర్మం నిలబడాలి.. సత్యం గెలివాలి..

SAMASTA PRAKSHALANAM TELUGU DAILY

Editor: J Bhaskar





ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక :107 శుక్రవారం 06-03-2026 పేజీలు : 12 వెల : 2/-







## టీ20 వరల్డ్ కప్ ఫైనల్ చేరిన

# భారత్..

## బెతెల్ మెరుపు సెంచరీ వృథా

- ముంబై వేదికగా ఇంగ్లండ్ తో జరిగిన సెమీఫైనల్లో భారత్ విజయం
- మొదట బ్యాటింగ్ చేసి 253 పరుగుల భారీ స్కోరు సాధించిన టీమిండియా
- భారత్ తరపున సంజు శాంసన్, ఇంగ్లండ్ తరపున బెతెల్ మెరుపు ఇన్నింగ్స్
- ఆఖరి ఓవర్లో ఉత్కంఠ నడుమ 7 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి

ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఐసీసీ పురుషుల టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్లో పరుగుల వరద పారింది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన ఈ హైస్కోరింగ్ సమరంలో ఇంగ్లండ్ పై భారత్ 7 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్ లోకి ప్రవేశించింది. ఇంగ్లండ్ బ్యాటర్ జాకబ్ బెతెల్ (105) వీరోచిత సెంచరీతో పోరాడినప్పటికీ, ఆఖరి ఓవర్లో రనౌట్ రూపంలో వెనుతిరగడంతో ఇంగ్లండ్ ఆశలు ఆవిరయ్యాయి. 254 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (5), కెప్టెన్ బట్లర్ (25), హ్యారీ బ్రూక్ (7) త్వరగానే పెవిలియన్ చేరారు. ఈ దశలో జాకబ్ బెతెల్ ఒంటరి పోరాటం చేశాడు. భారత బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 48 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 105 పరుగులు చేసి మ్యాచ్ ను మలుపు తిప్పాడు. అతనికి విల్ జాక్స్ (35) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి దూకుడుతో ఒకానొక దశలో ఇంగ్లండ్ గెలిచేలా కనిపించింది.

2



2లో

## తెలంగాణ కొత్త గవర్నర్ గా

# శివ ప్రతాప్ శుక్లా

- దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల గవర్నర్లను మారుస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు
- తెలంగాణ గవర్నర్‌గా హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా నియామకం



2లో

## గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ




2లో

## విధ్వంసం చేయకుండానే మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చు

- బీఆర్ఎస్ హయాంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామన్న కేటీఆర్
- ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని నిరూపించామన్న కేటీఆర్
- సుందరీకరణ పనులు తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని సవాల్

## రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ మనుసింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు



2లో



2లో

## మూడో బిడ్డను కనే దంపతులకు రూ.25 వేలు: ఏపీ సీఎం చంద్రబాబు

# యుద్ధంతో సమస్యలు పరిష్కారం కావు

- ప్రధాని మోదీ
- ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు
- చర్చలు, దౌత్యంతోనే సమస్యలకు పరిష్కారం అని ఉద్ఘాటన
- ఉగ్రవాద నిర్మూలనే ఇరువురి ఉమ్మడి లక్ష్యం అని ప్రకటన

2



## తిరుపతిలో కవిత నోట 'జై ఆంధ్ర' నినాదం



2లో

# టీ20 వరల్డ్ కప్ ఫైనల్ చేరిన భారత్...

అయితే ఆఖరి ఓవర్లో ఇంగ్లండ్ విజయానికి 30 పరుగులు అవసరం కాగా, శివమ్ దూబే బౌలింగ్ కు దిగాడు. మొదటి బంతికే డేంజర్ మ్యాన్ బెతెల్ రనౌట్ కావడంతో మ్యాచ్ భారత్ వైపు తిరిగింది. జోఫ్రా ఆర్చర్ చివర్లో వరుసగా మూడు సిక్సర్లు బాదినప్పటికీ, అప్పటికే ఆలస్యం కావడంతో ఇంగ్లండ్ 246 పరుగులకే పరిమితమైంది. మొత్తమ్మీద ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 246 పరుగులు చేసింది. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యా 2 వికెట్లు తీయగా, బుమ్రా, అర్ష్‌దీప్, అక్షర్, వరుణ్ తలో వికెట్ పడగొట్టారు. అంతకుముందు, టాస్ గెలిచిన ఇంగ్లండ్ బౌలింగ్ ఎంచుకోగా, భారత బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఓపెనర్ సంజు శాంసన్ ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 42 బంతుల్లోనే 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 89 పరుగులు చేసి ఇన్నింగ్స్ కు గట్టి పునాది వేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ (39), శివమ్ దూబే (43) దూకుడుగా ఆడగా, చివర్లో తిలక్ వర్మ (7 బంతుల్లో 21), హార్దిక్ పాండ్యా (27) మెరుపులతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఆర్చర్ 61 పరుగులు సమర్పించుకోగా, జాక్స్, రషీద్ చెరో రెండు వికెట్లు తీశారు. ఈ విజయంతో భారత్ టైటిల్ పోరుకు సిద్ధమైంది. టీ20 ప్రపంచకప్ లో టీమిండియా వరుసగా రెండోసారి ఫైనల్ చేరింది. 2024లో టీమిండియా ఛాంపియన్ గా నిలవడం తెలిసిందే. ఇక, టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా.... న్యూజిలాండ్ తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ టైటిల్ సమరం మార్చి 8న అహ్మదాబాద్ లో జరగనుంది.

# యుద్ధంతో సమస్యలు పరిష్కారం కావు: ప్రధాని మోదీ

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్ మరోసారి శాంతి మంత్రం జపించింది. కేవలం సైనిక చర్యలతో ఏ సమస్యా పరిష్కారం కాదని, చర్చలు, దౌత్యమే సరైన మార్గమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గురువారం నాడు ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో నెలకొన్న ఘర్షణలను ముగించేందుకు జరిగే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ హామీ ఇచ్చారు. చట్టం, న్యాయం, ప్రజాస్వామ్య విలువలపై భారత్, ఫిన్లాండ్‌లకు ఒకే రకమైన అభిప్రాయం ఉందని ఆయన తెలిపారు.ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని ఇరువురు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లోనూ నిర్మూలించడమే తమ ఉమ్మడి లక్ష్యమని మోదీ పేర్కొన్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ 'ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్' పూర్తి చేయడాన్ని ప్రస్తావిస్తూ మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మీరు ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్ పూర్తి చేశారు.. మీలాంటి శక్తివంతమైన నాయకత్వంతో భారత్, ఫిన్లాండ్ కూడా ఇన్నోవేషన్, డిజిటల్, సస్టైనబిలిటీ అనే కొత్త 'ట్రయాథ్లాన్'ను సాధిస్తాయని నాకు నమ్మకం ఉంది" అని మోదీ చమత్కరించారు.

కొత్త శకంలో భారత్-యూరప్ బంధం

ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి మధ్య ఉందని, ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచంలోని రెండు పెద్ద దౌత్య శక్తులైన భారత్, యూరప్ మధ్య సంబంధాలు స్వర్ణయుగంలోకి ప్రవేశిస్తున్నాయని ఆయన అభివర్ణించారు. 2026 ప్రారంభంలో కుదిరిన చారిత్రాత్మక 'ఇండియా-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' గురించి ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఒప్పందం ద్వారా భారత్, ఫిన్లాండ్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక సహకారం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కీలక ఒప్పందాలపై సంతకాలు

ఇరు దేశాల మధ్య ఆవిష్కరణల వ్యవస్థను అనుసంధానించేందుకు సమగ్ర 'మైగ్రేషన్ అండ్ మొబిలిటీ' (వలసలు మరియు రాకపోకల) ఒప్పందంపై సంతకాలు చేసినట్లు ప్రధాని ప్రకటించారు. భారతీయ విద్యార్థులకు, ప్రతిభావంతులకు ఫిన్లాండ్ ఇప్పుడు ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా మారుతోందన్నారు. ఈ ఒప్పందం వల్ల ఇరు దేశాల మధ్య పరిశోధనలు, స్టార్టప్ సహకారం మరింత బలపడుతుందని తెలిపారు. విద్యా రంగంలో ఫిన్లాండ్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడిన మోదీ.. ఉపాధ్యాయ శిక్షణ, స్కూల్-టు-స్కూల్ భాగస్వామ్యం, భవిష్యత్ విద్యా విధానాలపై సహకారాన్ని విస్తరించుకోవడానికి అంగీకరించినట్లు వెల్లడించారు. నార్డిక్ ప్రాంతంలో ఫిన్లాండ్ భారత్‌కు ముఖ్యమైన భాగస్వామి అని, ఆర్కిటిక్, ధృవ ప్రాంతాల పరిశోధనల్లోనూ తమ సహకారం కొనసాగుతుందని మోదీ స్పష్టం చేశారు.

ఏ సమస్యకూ సైనిక ఘర్షణలతో పరిష్కారం రాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధమైనా, పశ్చిమాసియా సంక్షోభమైనా వీలైనంత త్వరగా ముగియాలని, శాంతి నెలకొల్పే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ తెలిపారు. అంతర్జాతీయ చట్టాలు, పరస్పర గౌరవం, శాంతియుత జీవనం ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని సూచించారు ప్రధాని.

సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని!

అదే సమయంలో భారత్‌ఉ ఫిన్లాండ్ ద్వైపాక్షిక సంబంధాలను కొత్త దశకు తీసుకెళ్తున్నట్టు వెల్లడించారు మోదీ. డిజిటలైజేషన్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ టెలికాం, క్లీన్ ఎనర్జీ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో కలిసి పనిచేయనున్నట్టు తెలిపారు. ఆ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.

గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలంటూ!

వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక మార్పిడి పెరగడానికి తాజా ఒప్పందాలు దోహదపడతాయని ప్రధాని పేర్కొన్నారు. ఫిన్లాండ్ కంపెనీలు భారత అభివృద్ధిలో ఇప్పటికే కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ముఖ్యంగా నోకియా మొబైల్ ఫోన్లు, టెలికాం నెట్‌వర్క్‌లు కోట్లాది భారతీయులను అనుసంధానించాయని చెప్పారు. అదేవిధంగా ఫిన్లాండ్ ఆర్కిటెక్ట్‌ల సహకారంతో చెనాబ్ నది పై ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన నిర్మించామని వివరించారు. అసోంలోని నుమాలిగఢ్‌లో బాంబూ నుంచి బయోఇథనాల్ తయారు చేసే అతిపెద్ద రిఫైనరీని కూడా రెండు దేశాల భాగస్వామ్యంతో నిర్మించామని తెలిపారు. ఇవి గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలని చెప్పారు.

దేశాలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ ఏడాది వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్‌ను భారత్‌లో ఫిన్లాండ్‌తో కలిసి నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దీని ద్వారా సస్టైనబిలిటీపై కొత్త ఆలోచనలు, పెట్టుబడులు ఆకర్షించవచ్చని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవాలంటే గ్లోబల్ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని కూడా ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిర్మూలించేందుకు దేశాలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

ఐరాసలో భారత్‌తు స్థానం అత్యంత అవసరం!

ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యవస్థ మార్పు దశలో ఉందని, గ్లోబల్ సౌత్ దేశాలు భవిష్యత్ దిశను నిర్ణయిస్తాయని తెలిపారు. భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలంటూ బహిరంగ మద్దతు ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌కు స్థానం అత్యంత అవసరమని అన్నారు.

వాణిజ్యాన్ని రెట్టింపు చేయడం లక్ష్యంగా!

ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం చాలా కాలంగా సాగుతోందని, శాశ్వత శాంతి ఐక్యరాజ్యసమితి సూత్రాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే భారత్ యూరోపియన్ యూనియన్ సంబంధాలు మరింత బలోపేతం కావాలని, వాణిజ్యాన్ని రెట్టింపు చేయడం లక్ష్యమని తెలిపారు. ఫిన్లాండ్‌లో భారతీయుల సంఖ్య పెరుగుతుండటం రెండు దేశాల మధ్య ప్రజల సంబంధాలను బలోపేతం చేస్తోందని స్టబ్ చెప్పారు. ముఖ్యంగా హెల్సింకి, ఎస్పో ప్రాంతాల్లో వేలాది భారతీయులు నివసిస్తున్నారని వెల్లడించారు. ఇక స్టబ్ ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్‌లో పాల్గొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ మోదీ సరదాగా స్పందించారు. "మీలా ఉత్సాహవంతుడైన నాయకుడితో కలిసి ఇన్నోవేషన్, డిజిటల్, సస్టైనబిలిటీ అనే త్రయాథ్లాన్‌ను భారత్‌ఉఫిన్లాండ్ సంబంధాల్లో సాధిస్తాం" అని అన్నారు. ఏదేమైనా ప్రపంచంలో పెరుగుతున్న యుద్ధ వాతావరణంలో శాంతి, సంభాషణ, రాజనీతిని ప్రాధాన్యం ఇస్తూ భారత్ తన వైఖరిని స్పష్టంగా ప్రకటించింది.

## రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ మనుసింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్

: రాష్ట్రం నుంచి రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ మనుసింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్న మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డికి నామపత్రాలు అందించారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. నామినేషన్ వేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పెద్ద ఎత్తున అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు. రాష్ట్రంలో ఖాళీ అయిన రెండు స్థానాలకు కాంగ్రెస్ అధిష్ఠానం మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డికి అవకాశం కల్పించింది."రాజ్యసభ అభ్యర్థిగా అవకాశం కల్పించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు. అవకాశం కల్పించిన అధిష్ఠానం పెద్దలందరికీ కృతజ్ఞతలు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో రాజ్యసభలో పోరాడతా."- వేం నరేందర్‌రెడ్డి, రాజ్యసభ అభ్యర్థి

"రాష్ట్ర నేతలు ఇప్పటివరకు నాకు ఇచ్చిన సహకారం భవిష్యత్తులో కూడా ఇస్తారని ఆశిస్తున్నా. రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేశాను. ఖర్గే, రాహుల్, సోనియా, కేసీ వేణుగోపాల్‌కు ధన్యవాదాలు. తెలంగాణ తరపున రాజ్యసభకు రెండోసారి వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నా. రాష్ట్ర ప్రయోజనాల కోసం నావంతు కృషి చేస్తా." - అభిషేక్ సింఘ్వీ, రాజ్యసభ అభ్యర్థి16 మంది ప్రయత్నం : రాష్ట్రం నుంచి ఖాళీ అయిన రెండు రాజ్యసభ స్థానాల భర్తీ కోసం కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ కసరత్తు చేసింది. భారీ సంఖ్యలో ఆశావహులు రంగంలోకి దిగడంతో వారి వివరాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీకి నివేదించారు. ఆశావహుల రాజకీయ ప్రస్థానం, పార్టీ పట్ల విధేయత చేసిన సేవలు,



సామాజిక సమీకరణ తదితర అంశాలను అధిష్ఠానానికి ఇచ్చిన నివేదికలో పొందుపరచినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం 16 మంది వివిధ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు రాజ్యసభ స్థానాల కోసం ప్రయత్నించారు. రెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన సీనియర్ నేతలు తమ వంతు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సీనియర్ నాయకుడు వి.హనుమంత రావు, మాజీ మంత్రి చిన్నారెడ్డి వంటి నేతలు నేరుగా అధిష్ఠానాన్ని కలిసి తమకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అయితే చివరికి అధిష్ఠానం నిర్ణయంలో రెండు ప్రధాన ప్రమాణాలు ప్రాధాన్యతలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. జాతీయ, రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందుకెళ్లినట్లు సమాచారం.

# భారత్ పొరుగుదేశాలకు పశ్చిమాసియా ఉద్రిక్తతలు- అయినా మోదీ మౌనమే వహిస్తారా? : రాహుల్ గాంధీ

: పశ్చిమాసియా సైనిక ఘర్షణ చివరకు భారత్ పొరుగుదేశం దాకా చేరుకుందని, అయినా ప్రధాని మోదీ మౌనంగా ఉండటాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. శ్రీలంక సమీపంలోని హిందూ మహాసముద్రంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్‌ఐఎస్ దేనా యుద్ధనౌకను అమెరికా జలాంతర్గామి ముంచేసినా మోదీ మాట్లాడకపోవడం సరికాదన్నారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ట్వీట్ చేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో మన దేశం తరఫున ధైర్యంగా నిలువగలిగే, మాట్లాడగలిగే నాయకుడు కావాలని రాహుల్ పేర్కొన్నారు. కానీ భారతదేశ వ్యూహాత్మక స్వతంత్రతను ప్రధాని మోదీ ఇతర దేశాలకు సరెండర్ చేసి రాజీకి వచ్చారని మండిపడ్డారు.

ఇరాన్ నౌకను అమెరికా ముంచేసిన అంశంపై ఇప్పటిదాకా భారత ప్రధాని ఒక్కమాట కూడా మాట్లాడలేదన్నారు. గల్ఫ్ ప్రాంతంలో జరుగుతున్న సైనిక ఘర్షణ వల్ల భారత్‌కు జరిగే ముడి చమురు సప్లైలకూ ముప్పు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భారత్ వినియోగించే ముడి చమురులో 40 శాతానికిపైగా ఇరాన్‌కు చెందిన హోర్ముజ్ జలసంధి మీదుగానే వస్తుంటుందని గుర్తుచేశారు. ఈ పరిణామాలు ముడి చమురు, సహజ వాయువు విభాగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని రాహుల్ హెచ్చరించారు. ప్రస్తుతం యావత్ ప్రపంచం అనిశ్చితిలో ఉందని, రాబోయేది కష్టకాలమని ఆయన వ్యాఖ్యానించారుభారత ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు భారత ప్రభుత్వం గతంలో ఎన్నడూ ఇంత పిరికిగా, భయంగా వ్యవహరించలేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ విమర్శించారు. శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకను అమెరికా ముంచేసిన ఘటనపై మాట్లాడేందుకూ ప్రధాని మోదీ సాహసించడం లేదని ఆయన మండిపడ్డారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని అమెరికా హత్య చేసిన ఘటనపై స్పందించని మోదీ, ఇరాన్ యుద్ధ నౌక ఘటనపై మాట్లాడకపోవడంలో పెద్ద విడ్డూరమేం లేదన్నారు. ఈమేరకు జైరామ్ రమేశ్ ఒక ట్వీట్ చేశారు. భారత నౌకాదళం మిలన్ సైనిక విన్యాసాలు తొలిసారిగా 1995లో జరిగాయని, 13వసారి ఈ కార్యక్రమాన్ని 2026 ఫిబ్రవరి 19 నుంచి 25 వరకు విశాఖపట్నంలో నిర్వహించారని ఆయన చెప్పారు. ఈ విన్యాసాలను స్వయంగా భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమెరికా, ఇరాన్ సహా 18 దేశాల యుద్ధనౌకలు పాల్గొన్నాయన్నారు. విశాఖపట్నం నుంచి స్వదేశానికి తిరిగి వెళ్తున్న ఇరాన్ యుద్ధ నౌకను మార్చి 4న శ్రీలంక సమీపంలో అమెరికా ముంచేయడాన్ని జైరామ్ రమేశ్ ఖండించారు. దీనిపై ఇప్పటిదాకా భారత్ ఎలాంటి అధికారిక ప్రకటనను విడుదల చేయకపోవడం దారుణమన్నారు.'భారత్ ఆహ్వానించకపోతే ఇరాన్ నౌక వచ్చేదే కాదుట'

భారత ప్రభుత్వం ఆహ్వానం మేరకే ఇరాన్‌కు చెందిన ఐఆర్‌ఐఎస్ దేనా యుద్ధనౌక మిలన్ 2026 సైనిక విన్యాసాలకు వచ్చిందని మాజీ విదేశాంగ శాఖ కార్యదర్శి కన్వల్ సిబ్బల్ తెలిపారు. 'ఆ నౌకను అమెరికా అన్యాయంగా ముంచేసిన ఘటనపై స్పందించాల్సిన బాధ్యత భారత్‌పై ఉంటుంది. ఇలాంటి సున్నితమైన అంశాన్ని భారత్ విస్మరించడం సరికాదు. భారత్ ఆహ్వానించకుంటే, ఆ యుద్ధనౌక విశాఖపట్నానికి వచ్చేదే కాదు. మనమే ఆ నౌకకు ఆతిథ్యం ఇచ్చాం. సైనిక విన్యాసాల్లో పాల్గొనడానికి వచ్చినందుకు ఆ నౌకలోని ఇరాన్ సైనికులు ఆయుధాలు, ఆత్మరక్షణ సాధనాలను తీసుకొని రాలేదు. ఆ ఇరాన్ సైనికులు భారత రాష్ట్రపతి ఎదుట పరేడ్ కూడా చేశారు. విశాఖలో జరిగిన సైనిక విన్యాసాలకు రావడం లేదని చివరి నిమిషంలో అమెరికా ప్రకటించింది. ఈనేపథ్యంలో ఇరాన్ యుద్ధనౌక కదలికలపై ముందస్తు అవగాహనతోనే అమెరికా ఈ దాడి చేసి ఉండొచ్చు. భారత్ వైపు నుంచి ఆ నౌక వస్తోందనే విషయాన్ని కూడా మర్చిపోయి అమెరికా ఈ ఎటాక్ చేసింది. అమెరికా దాడితో భారత్‌కు రాజకీయ, సైనిక సంబంధాలు లేనే లేవు. మనదేశానికి అతిథులుగా వచ్చి తిరిగి వెళ్తున్న ఇరాన్ సైనికులు చనిపోయినందుకు కనీసం నివాళులు అర్పించాల్సిన నైతిక బాధ్యత భారత నేవీపై ఉంది' అని కన్వల్ సిబ్బల్ తెలిపారు.

## తెలంగాణ కొత్త గవర్నర్ గా శివ ప్రతాప్ శుక్లా

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల గవర్నర్లు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లను బదిలీ చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 5న వెలువడిన తాజా ఉత్తర్వుల ప్రకారం.. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, బీహార్ తదితర రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించారు.ముఖ్యంగా తెలంగాణ గవర్నర్ పదవిలో మార్పు చోటుచేసుకుంది. ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శివ ప్రతాప్ శుక్లాను తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమించారు. ఇప్పటివరకు తెలంగాణ గవర్నర్‌గా వ్యవహరించిన జిష్ణు దేవ్ వర్మను మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ చేశారు.

ఇతర రాష్ట్రాల గవర్నర్లు, ఎల్జీల బదిలీల వివరాలు ఇలా ఉన్నాయి:

ఢిల్లీ: లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న వినయ్ కుమార్ సక్సేనాను లడఖ్ ఎల్జీగా పంపగా, ఆయన స్థానంలో ఢిల్లీ కొత్త ఎల్జీగా తరంజిత్ సింగ్ సంధును నియమించారు.

తమిళనాడు: కేరళ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను తమిళనాడు గవర్నర్‌గా బదిలీ చేశారు.

పశ్చిమ బెంగాల్: తమిళనాడు గవర్నర్‌గా ఉన్న ఆర్.ఎన్. రవిని పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమించారు.

హిమాచల్ ప్రదేశ్: లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న కవిందర్ గుప్తాను హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా నియమించారు.

బీహార్: లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) సయ్యద్ అతా హస్నైన్‌ను బీహార్ గవర్నర్‌గా నియమించారు.

నాగాలాండ్: నంద్ కిశోర్ యాదవ్‌ను నాగాలాండ్ గవర్నర్‌గా నియమించారు.రాష్ట్రపతి ఆమోదంతో ఈ ఉత్తర్వులు తక్షణం అమల్లోకి వచ్చాయి. పరిపాలనా సౌలభ్యం, వ్యూహాత్మక కారణాల దృష్ట్యా ఈ మార్పులు జరిగినట్లు తెలుస్తోంది. కొత్తగా నియమితులైన గవర్నర్లు త్వరలోనే ఆయా రాష్ట్రాల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

## గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది.2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు.పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## విధ్వంసం చేయకుండానే మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చు: కేటీఆర్

విధ్వంసం చేయకుండా, ఎవరి ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేయవచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూసీ పరివాహక ప్రాంతంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామని గుర్తు చేశారు. ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు.హైదరాబాద్ నగరంలోని నాగోల్‌లో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని మండిపడ్డారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ రూ.16 వేల కోట్లతోనే ఆ పనులు చేయవచ్చని అన్నారు.మూసీ సుందరీకరణ పనులను తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని అన్నారు. పైగా ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తామని అన్నారు. హామీల అమలు కోసమే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ఈ రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఇంటిని నిర్మించినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు.

## మూడో బిడ్డను కనే దంపతులకు రూ.25 వేలు: ఏపీ సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనాభా సమతుల్యతను కాపాడేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో పడిపోతున్న జననాల రేటును అరికట్టి, జనాభా వృద్ధిని ప్రోత్సహించేందుకు సరికొత్త 'జనాభా నిర్వహణ విధానం' ముసాయిదాను ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం అసెంబ్లీలో ఆవిష్కరించారు. ఇందులో భాగంగా మూడో బిడ్డను కనే దంపతులకు రూ. 25 వేల ప్రోత్సాహకం అందించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.ముసాయిదా పాలసీ వివరాలను సీఎం వెల్లడిస్తూ.. మూడో బిడ్డకు ఐదేళ్ల వయసు వచ్చేవరకు నెలకు రూ. 1,000 చొప్పున పౌష్టికాహార సాయం, 18 ఏళ్ల వరకు ఉచిత విద్యను అందించనున్నట్లు తెలిపారు. పిల్లలు కనేవారిని ప్రోత్సహించేందుకు తల్లికి 12 నెలలు, తండ్రికి 2 నెలల పాటు సెలవులు మంజూరు చేసే యోచనలో ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) 1.5కు పడిపోయిందని, ఇది ఇలాగే కొనసాగితే జపాన్, ఇటలీ మాదిరిగా వృద్ధుల జనాభా పెరిగి, యువత సంఖ్య తగ్గే ప్రమాదం ఉందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా సమతుల్యత కోసం టీఎఫ్ఆర్ రేటును 2.1కి పెంచడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.గతంలో ఫ్యామిలీ ప్లానింగ్ (కుటుంబ నియంత్రణ) నినాదం ఉండేదని, ఇప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా 'పాపులేషన్ కేర్' (జనాభా సంరక్షణ) విధానానికి మారుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధనను ఇప్పటికే కూటమి ప్రభుత్వం తొలగించిందని గుర్తుచేశారు. మాతృత్వ, శక్తి, క్షేమ, నైపుణ్యం, సంజీవని అనే ఐదు దశల విధానంతో ప్రజలకు అండగా ఉంటామన్నారు. పిల్లలు లేనివారి కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో పీపీపీ పద్ధతిలో ఐవీఎఫ్ సేవలు అందిస్తామని తెలిపారు. ఈ పాలసీపై నెల రోజులు చర్చించి, మార్చి నెలాఖరుకు ఖరారు చేసి, ఏప్రిల్ 1 నుంచి అమలు చేస్తామని సీఎం ప్రకటించారు.

## తిరుపతిలో కవిత నోట 'జై ఆంధ్ర' నినాదం

### తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన కవిత

### రేణిగుంట విమానాశ్రయంలో జై ఆంధ్ర అంటూ నినాదం

### తన పార్టీకి స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానని వ్యాఖ్య

తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ఒక నూతన ప్రస్థానాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న కల్వకుంట్ల కవిత తిరుపతి పర్యటనలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల్లోనూ చర్చనీయాంశంగా మారాయి. కొత్త పార్టీని ప్రకటించబోతున్నట్లు ఇప్పటికే సంకేతాలిచ్చిన ఆమె... తిరుమల శ్రీవారి మొక్కు తీర్చుకోవడానికి కుటుంబ సభ్యులు, జాగృతి నాయకులతో కలిసి తిరుపతికి చేరుకున్నారు. రేణిగుంట విమానాశ్రయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న సమయంలో ఆమె 'జై ఆంధ్ర' అని నినాదం చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తన రాక సందర్భంగా ఏపీలోని శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారని కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో తాము ప్రారంభించబోతున్న రాజకీయ పార్టీకి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానని అన్నారు.

మరోవైపు, తనను ఇబ్బంది పెట్టిన కేసుల నుంచి కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంపై కవిత హర్షం వ్యక్తం చేశారు. సత్యం తన వైపు ఉన్నందునే దైవకృపతో కేసుల నుంచి విముక్తి లభించిందని, ఆ మొక్కు తీర్చుకునేందుకే అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు వెళుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా తాను స్థాపించబోయే కొత్త రాజకీయ పార్టీకి శ్రీవారి ఆశీస్సులు ఉంటాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వం ప్రాతిపదికగా తన రాజకీయ ప్రయాణం ఉంటుందని చెబుతున్న కవిత, ఏపీలో 'జై ఆంధ్ర' అనడం వెనుక వ్యూహాత్మక కారణాలు ఏమైనా ఉన్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది.

# శ్రామిక మహిళల ఉపాధి పై

# పాలకుల దాడి.హక్కుల రక్షణకై పోరాడుదాం.

**ప్రగతిశీల మహిళా సంఘం**

POW రాష్ట్ర కార్యదర్శి వై. గీత.

సమస్త ప్రక్షాళనం వికారాబాద్ టౌన్ మార్చ్ 5/ దేశవ్యాప్తంగా శ్రామిక మహిళ ల ఉపాధిపై దాడులు విచ్చల విడిగా పెరిగిపోయా,మోడీ రాజ్యంలో మహిళలపై లైంగిక దాడులు కరిగిపోయినాయి,హంతకులను,నేరస్తులను బిజెపి, ఆర్ఎస్ఎస్,మోడి అనుచరులు పూలదండలేసి ఊరేగింపులు చేస్తున్నారని శ్రామిక మహిళల ఉపాధిపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా శ్రామిక మహిళలు పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.గీత పిలుపునిచ్చారు.
వికారాబాద్ జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద ప్రగతిల మహిళా సంఘం పిఓడబ్ల్యు మార్చ్వి 8 పిలుపు పోస్టర్లు విడుదల చేశారు
ఈ సందర్భంగా వై గీత మాట్లాడుతూ 1975లో ఐక్యరాజ్యసమితి నిర్ణయం మేరకు ప్రపంచవ్యాప్తంగా మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళల పోరాట దినోత్సవం నిర్వహిస్తున్నారని 51 సం.లుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపు కుంటున్నా మహిళల కు ఎంత మాత్రం రక్షణ లేదని, బ్రాహ్మణీయ,పురుషాధిక్య సమాజశీవైపు సతీసహగమనం వైపు మనుధర్మ శాస్త్రం, మతోన్మాద సిద్ధాంతాన్ని అమలు చేసేందుకు బిజెపి దాని అనుబంధం సంస్థలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు.



నేడు ఉపాధి హామీపథకాన్ని విబిజి రాంజీ పథకంగా మార్చారని,వికసిత భారత్, గ్యారెంటీ ఫర్ రోజ్గార్, అజీవికా మిషన్ గ్రామీణ, అమృత్ భారత్,ఉద్యోగ భారత్,బేటి బచావో బేటి పడావో,మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా,అచ్చే దిన్,స్వావలంబన అంటూ ఆత్మ నిబ్బర్ పేరుతో దేశాన్ని, సంస్థలను,వ్యవసాయ రంగాన్ని,అడవులను,ప్రజల సొమ్మును కార్పొరేట్ సంస్థలకు అమ్ముకోవడమే కర్తవ్యంగా మోడి ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు.
స్త్రీ పురుష సమానత్వం కై శ్రామిక మహిళల ఉపాధి పై జరిగే దాడికి వ్యతిరేకంగా మహిళల హక్కుల సాధనకు 501 వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కమిటీ పిలుపునిచ్చిందని అందువల్ల 51 వ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవ సభలను నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమం లో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు అర్జిల, గాయత్రి ,సునీత,మమత, సునిత, లక్ష్మీ,సత్యమ్మ,అంజమ్మ, మున్నీ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ అభ్యర్థిగా బిహార్ సీఎం నీతీశ్ కుమార్ నామినేషన్


: బిహార్ సీఎంగా సుదీర్ఘ కాలం పాటు సేవలందించిన జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్ ఇక పెద్దల సభకు వెళ్లనున్నారు. ఈ మేరకు రాజ్యసభ అభ్యర్థిగా గురువారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు ఎన్డీఏ అభ్యర్థులు ఉపేంద్ర కుశ్వాహా, బీజేపీ చీఫ్ నితిన్ నబీన్ కూడా నామినేషన్ దాఖలు చేశారు. రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడంతో త్వరలోనే నీతీశ్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేయనున్నారు.త్వరలో బిహార్లో ఏర్పడబోయే నూతన ప్రభుత్వానికి తన సహకారం ఉంటుందని నీతీశ్ కుమార్ అంతకుముందు ఎక్స్లో పోస్టు చేశారు. శాసనసభ, శాసనమండలితో పాటు పార్లమెంటు ఉభయ సభల్లోనూ సభ్యుడిగా ఉండాలనేది తన ఆకాంక్ష అని అందులో రాసుకొచ్చారు. అదేవిధంగా రెండు దశాబ్దాలుగా తనను నమ్మి మద్దతు తెలిపిన వారికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. వారి మద్దతు వల్లే త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. రాజ్యసభ ఎంపీగా తన ప్రయాణాన్ని ప్రారంభించాలని, అయితే కొత్త బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా, బిహార్తో తన బంధం కొనసాగుతోందని చెప్పారు. అదేవిధంగా భవిష్యత్తులోనూ బిహార్ అభివృద్ధికి కృషి చేస్తానని నీతీశ్ ఎక్స్లో రాసుకొచ్చారు.
నామినేషన్ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. తొలుత పట్నాకు చేరుకున్న ఆయన పార్టీ చీఫ్ నితిన్ నబీన్ను కలిశారు. ఆ తర్వాత నీతీశ్ కుమార్ అధికారిక నివాసానికి వెళ్లి ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా చేసిన సేవలను అమిత్షా ప్రశంసించారు. బిహార్ అభివృద్ధికి నీతీశ్ చేసిన కృషిని షా గుర్తుచేశారు. 2005 నుంచి ఇప్పటివరకు బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ చేసిన సేవలు రాష్ట్ర చరిత్రలో స్వర్ణ అధ్యాయంగా నిలుస్తాయని కొనియాడారు.
అదేవిధంగా ప్రధాని మోదీ నాయకత్వంలో గత 11



సంవత్సరాలు బిహార్ పురోగతికి నీతీశ్ గణనీయమైన కృషి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అన్ని రకాల పథకాలు రాష్ట్ర ప్రజలకు చేరేలా నీతీశ్ కుమార్ కృషి చేశారని తెలిపారు. అలాంటి వ్యక్తి రాజ్యసభ సభ్యుడిగా మళ్లీ దిల్లీకి తిరిగి రావడాన్ని ఎన్డీఏ తరఫున స్వాగతిస్తున్నామని అమిత్ షా పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా నీతీశ్ చేసిన సేవలు బిహార్ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని, అలాగే గౌరవిస్తారని షా పేర్కొన్నారు.
మరోవైపు, నీతీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయం తీసుకోవడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. ముఖ్యంగా ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ రాజకీయంగా నీతీశ్ కుమార్ను 'హైజాక్' చేసిందని ఆరోపించారు. నీతీశ్ను సీఎం పదవి నుంచి తొలగించడానికి బీజేపీ సుముఖంగా ఉందని గతంలో చేసిన వాదనలను పునరుద్ఘాటించారు. ప్రస్తుతం అదే జరిగిందన్నారు. "మేం ముందునుంచే చెప్పాం. నీతీశ్ ఆరు నెలలకంటే ఎక్కువ కాలం ఆ పదవిలో ఉండరని. అంతేకాదు, బీజేపీ ఎవరితో పొత్తు పెట్టుకున్న వారిని నాశనం చేసిన చరిత్ర ఉంది. ఓబీసీలు, దళితులు, గిరిజన వర్గాలకు అనుకూలంగా నిలిచే నాయకత్వాన్ని బీజేపీ కోరుకోవడం లేదు. ఏదేమైనా మేం చెప్పిందే ఇప్పుడు నిజమవుతోంది. నీతీశ్ కుమార్ను కేంద్ర రాజకీయాలకు పంపడం బిహార్ ప్రజల ఆశయాలకు విరుద్ధం" అని తేజస్వీ ఆరోపించారు.
ఇదిలా ఉండగా, నీతీశ్ కుమార్ తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కూడా తీవ్రంగా స్పందించారు. "బిహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ చెప్పిందే ఇప్పుడు నిజమైంది. నీతీశ్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు జరిగిన భారీ ద్రోహం" అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్లో రాసుకొచ్చారు.

# ఇరాన్ తదుపరి అధినేతను నేనే నిర్ణయిస్తా: డొనాల్డ్ ట్రంప్

ఖమేనీ కుమారుడు మొజ్తబాను తిరస్కరించిన ట్రంప్.. వెనిజులా తరహా జోక్యంపై వ్యాఖ్య ఖమేనీ వారసత్వంపై నెలకొన్న తీవ్ర ఉత్కంఠ.. అంతర్జాతీయ ఆసక్తిఇరాన్ తదుపరి సుప్రీం లీడర్ను తానే స్వయంగా ఆమోదించాల్సి ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి దాడుల్లో ఇరాన్ అగ్రనేత అయాతుల్లా అలీ ఖమేనీ టెహ్రాన్లో మరణించిన నేపథ్యంలో,ఆయన వారసుడి ఎంపికపై ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. యాక్సియోస్కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ... ఖమేనీ కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త అధినేతగా నియమించడాన్ని తాను అంగీకరించనని స్పష్టం చేశారు. "ఇరాన్కు శాంతి, సామరస్యాన్ని తీసుకొచ్చే వ్యక్తి కావాలి. ఖమేనీ విధానాలనే కొనసాగించే వ్యక్తి వస్తే, మరో ఐదేళ్లలో మళ్లీ యుద్ధం చేయాల్సి వస్తుంది. ఖమేనీ



కుమారుడు ఒక పనికిరాని వ్యక్తి. వెనిజులాలో డెల్సీ రోడ్రిగ్జ్ను మధ్యంతర అధ్యక్షురాలిగా నియమించిన తరహాలోనే, ఇక్కడ కూడా నేను కచ్చితంగా జోక్యం చేసుకుంటాను" అని ట్రంప్ అన్నారు.
మొజ్తబా ఖమేనీ, తన తండ్రి తర్వాత సుప్రీం లీడర్ పదవికి ప్రధాన అభ్యర్థిగా ప్రచారంలో ఉన్నారు. అయితే, వారసత్వంగా ఈ పదవిని చేపట్టడాన్ని 2024లోనే అలీ ఖమేనీ వ్యతిరేకించారు. బ్లూమ్బెర్గ్ వార్తా సంస్థ కథనం ప్రకారం, మొజ్తబా ఖొమైనీకి 100 మిలియన్ డాలర్లకు పైగా సంపద ఉన్నట్లు అంచనా. కాగా, ప్రభుత్వంలో ఎలాంటి పదవిలో లేకపోయినా తన తండ్రి కార్యాలయంలో పనిచేస్తూ ఆయనకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ 2019లోనే ట్రంప్ ప్రభుత్వం మొజ్తబాపై ఆంక్షలు విధించింది.మరోవైపు ఇరాన్లో అధికార మార్పు తమ లక్ష్యం కాదని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ స్పష్టం చేశారు. ఇరాన్ క్షిపణి వ్యవస్థ, నౌకాదళాన్ని ధ్వంసం చేయడం, అణ్వాయుధాలు లేకుండా చూడటమే తమ ఆపరేషన్ లక్ష్యమని ఆయన తెలిపారు.ఇదే సమయంలో ఇరాన్ చివరి చక్రవర్తి కుమారుడైన రెజా పహ్లావి తాను తాత్కాలిక నేతగా తిరిగి వస్తానని, ఆ తర్వాత ఇరాన్ను లౌకిక ప్రజాస్వామ్య దేశంగా తీర్చిదిద్దేందుకు కొత్త రాజ్యాంగం రూపొందించాలని ప్రతిపాదించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ కింద ఏ కొత్త నాయకుడు వచ్చినా చట్టబద్ధత ఉండదని ఆయన పేర్కొన్నారు. ఖమేనీ మరణంతో ఇరాన్ నాయకత్వంపై నెలకొన్న అనిశ్చితి, ట్రంప్ వ్యాఖ్యలతో మరింత తీవ్రరూపం దాల్చింది.


## పూజా కార్యక్రమంలో పాల్గొన్న బండారి గంగాధర్





సమస్త పక్షాళనం : మెదక్ జిల్లా శివంపేట్ మార్చి 5 /నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలం లో శ్రీ శ్రీ శ్రీ విశ్వ యోగి విశ్వం జి మహారాజు వారి 82వ జన్మదినం పురస్కరించుకొని. గూడూరు గ్రామంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శివకుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. శ్రీ దత్తాత్రేయ మహాస్వామి మరియు షిరిడి సాయిబాబా దేవాలయంలో అంగరంగ వైభవంగా స్వామీజీ పంచయతనం. పాదాభిషేకం. అష్టోత్తర అర్చనలు. ప్రత్యేక హారతులు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ గారు.దత్తాత్రేయ స్వామివారిని &సాయిబాబాని దర్శించుకోవడం జరిగింది..... అలాగే శుభకార్యం మేడ్చల్ ఉమామహేశ్వరి ఫంక్షన్ హాల్ లో బంధుమిత్రుల కర్మకొండ ప్రియాంక & గణేష్ పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## నూతన ఆర్డీవో కీ సన్మానం.



సమస్త పక్షాళనం: మెదక్ జిల్లా శివంపేట్ మార్చి 5/ నర్సాపూర్ నూతన ఆర్డిఓ రామకృష్ణను మండల కేంద్రమేనా శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా గార్లు మర్యాదపూర్వకంగా ఆర్డిఓ కార్యాలయంలో కలిసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఉన్న సమస్యలపై అలాగే మండల సమస్యలపై ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆర్డీవో సానుకూలంగా స్పందించి భూ సమస్యలు తదితర సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## అంగన్వాడీ కేంద్ర్రాలలో కలెక్టర్ తనిఖీ

## పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం.



సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. మార్చి 05/వికారాబాద్ జిల్లా దుద్యాల: వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి గురువారం దుద్యాల మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, పాలు, గుడ్ల నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం చిన్నారుల మధ్య కూర్చుని వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సక్రమంగా అందాలని అధికారులను ఆదేశించారు. కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, అంగన్వాడీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు

**జాతీయ భవన నిర్మాణ సంస్థ హైద్రాబాద్.**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సొసైటీ .**

**తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ప్రాతం లోన్ని**

**నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ.**

సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. మార్చి 5/.ప్లంబింగ్ శానిటేషన్" పనిలో 3-నెలలు నైపుణ్య శిక్షణ. ప్రవేశ ప్రారంభతేదీ : 01/03/2026 నుండి 07/3/2026 ముగింపు తేదీ. తరగతులు ప్రారంభం: 08/03/2026వయస్సు: 18 నుండి 35 సంవత్సరాలు, ఫ్రీ హాస్టల్ వసతి, భోజనం సదుపాయాలు. కులం.బీసీ ,ఓ సి ,ఎస్ సి ,ఎస్ టీ ,బిసి ఈ , .అర్హత: 5వ తరగతి, పదవ తరగతి,ఇంటర్, ×ు× ప్లంబింగ్, ×ు× ఫిట్టర్, ఇతరులు.స్టడీ మెమోలు, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, కులం, ఆదాయ ధృవీకరణ పత్రాలు, బ్యాంక్ ఖాతా పాస్ బుక్,జిరాక్స్ కాపీలు1 జత. పాస్ ఫోటోలు 5.అశీం. కోర్సు పూర్తి చేసిన వారికి ఉద్యోగం మరియు సర్టిఫికేట్ ఇవ్వబడును.ఇతర వివరాలకు ఈనెంబర్ కు ఫోన్ చేయండి. యం.హనుమప్ప.సార్ ౮9032504507,చీూజ క్యాంపస్,మాధాపూర్, హైటెక్స్,హైదరాబాద్ సంప్రదించాలని కోరారు.

# నన్ను సంప్రదించకుండానే గవర్నర్ నియామకం- ఇది సమాఖ్య వ్యవస్థపై జరిగిన దాడి : మమత



: తనను సంప్రదించకుండానే రాష్ట్ర గవర్నర్‌ను కేంద్ర ప్రభుత్వం మార్చేసిందని బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఫోన్ చేసి చెప్పే వరకు తనకు ఈవిషయమే తెలియదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఇలాంటి నిర్ణయాలు భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైనవని ఆమె మండిపడ్డారు. ఇలాంటి చర్యలు దేశ సమాఖ్య వ్యవస్థ పునాదులపై జరిగే దాడుల లాంటివన్నారు. సహకార సమాఖ్య వ్యవస్థ సూత్రాలను గౌరవించాల్సిన బాధ్యత కేంద్ర సర్కారుపై ఉందని మమత చెప్పారు. ప్రజాస్వామిక సంప్రదాయాలు, రాష్ట్రాల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఉండే ఏకపక్ష నిర్ణయాలను తీసుకోవద్దని కేంద్ర ప్రభుత్వానికి ఆమె సూచించారు. ఈమేరకు బంగాల్ సీఎం గురువారం ఒక ట్వీట్ చేశారు.రాష్ట్ర గవర్నర్ సీవీ ఆనంద బోస్ ఆకస్మిక రాజీనామా వార్తలు విని షాక్‌కు గురయ్యానని మమత తెలిపారు. సీవీ ఆనంద బోస్ స్థానంలో బంగాల్ కొత్త గవర్నర్‌గా ఆర్ఎన్ రవిని నియమించిన విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇప్పుడే తనకు చెప్పారన్నారు. గవర్నర్ల నియామకం విషయంలో ప్రజాస్వామిక సంప్రదాయాల ప్రకారం అమిత్‌షా ఎన్నడూ తనను సంప్రదించలేదని పేర్కొన్నారు. ఇంతకీ ఆనంద బోస్ ఎందుకు రాజీనామా చేశారో తనకు కూడా తెలియదని మమత స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనం కోసం కేంద్ర హోంమంత్రి ఒత్తిడి వల్లే ఆనంద బోస్ రాజీనామా చేసి ఉండొచ్చని ఆరోపించారు. కాగా, 2022 నవంబరు 17న బంగాల్ గవర్నర్‌గా నియమితులైన సీవీ ఆనందబోస్, తాజాగా గురువారం సాయంత్రం రాజీనామా చేశారు."గవర్నర్ ఆనంద బోస్ రాజీనామా చేశారని నేను విన్నాను. మా నాయకురాలు, సీఎం మమతా బెనర్జీ కూడా దీనిపై ట్వీట్ చేశారు. నేను ఇప్పుడే దీనిపై ఎలాంటి వ్యాఖ్యలనూ చేయలేను. పూర్తి వివరాలు తెలిశాకే మాట్లాడుతాను. ఇప్పుడైతే నాకు ఆ అంశంపై పెద్దగా సమాచారం లేదు. అప్పటివరకు ఆనంద బోస్‌పై మా సీఎం చేసిన ట్వీట్‌లోని వివరాలకే మేం కట్టుబడి ఉంటాం" అని బంగాల్ రాష్ట్ర మంత్రి బ్రత్య బసు పేర్కొన్నారు."గవర్నర్ ఆనంద బోస్ రాజీనామా వార్త విని నేను నిజంగానే షాకయ్యాను. దీనిపై సీఎం మమతా బెనర్జీ ట్వీట్ చేశారు. సీఎంకు కనీస సమాచారాన్ని ఇవ్వకుండా గవర్నర్ ఆకస్మికంగా రాజీనామా చేసినందుకు చాలా బాధగా ఉంది. అసలేం జరుగుతోంది? కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉద్దేశం ఏమిటి? సరిగ్గా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు గవర్నర్‌తో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎందుకు రాజీనామా చేయించారు? ఇంకో నెలరోజుల కంటే తక్కువ టైంలోనే రాష్ట్రంలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఇలాంటి టైంలో గవర్నర్ ఆకస్మిక రాజీనామానా? ఇంతకీ ఎందుకు అనేది తెలుసుకోవాలని రాష్ట్ర ప్రజలంతా భావిస్తున్నారు. ఇది చాలా షాకిచ్చే ఘటన" అని బంగాల్ రాష్ట్ర మంత్రి శశి పాంజా పేర్కొన్నారు.

బంగాల్ కొత్త గవర్నర్ ఆర్ఎన్ రవి పూర్తి పేరు రవీంద్ర నారాయణ్ రవి. ఈయన ఇప్పటిదాకా తమిళనాడు గవర్నర్‌గా వ్యవహరించారు. ఆర్ఎన్ రవి 1976 ఐపీఎస్ బ్యాచ్‌లోని కేరళ క్యాడర్‌కు చెందిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి. సీబీఐ, ఐబీలలోనూ ఆయన పనిచేశారు. 2014లో ప్రధానమంత్రి కార్యాలయం జాయింట్ ఇంటెలిజెన్స్ కమిటీ ఛైర్మన్‌గానూ సేవలను అందించారు. 2018లో భారతదేశ డిప్యూటీ జాతీయ భద్రతా సలహాదారు పదవిలోనూ పనిచేశారు. రిటైరయ్యాక తొలుత ఆర్ఎన్ రవిని నాగాలాండ్ గవర్నర్‌గా నియమించారు. మేఘాలయ గవర్నర్‌గానూ అప్పట్లో అదనపు బాధ్యతలను ఆయన నిర్వర్తించారు.ఆర్ఎన్ రవి 2021 సెప్టెంబర్ 18న తమిళనాడు గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అక్కడి డీఎంకే ప్రభుత్వానికి, ఆయనకు మధ్య హోరాహోరీ నడిచింది. గత నెలలో తమిళనాడు అసెంబ్లీ సమావేశాల ప్రారంభ ఉపన్యాసాన్ని ఇవ్వకుండానే ఆర్ఎన్ రవి వాకౌట్ చేశారు. రాష్ట్ర గీతంతో పాటు జాతీయ గీతాన్ని కూడా ఆలపించాలని ఆయన సూచించారు. అయితే అందుకు తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ నో చెప్పారు. దీంతో ఆయన ప్రసంగించకుండానే అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు.రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన చాలా బిల్లులకు అనుమతులు ఇవ్వడంలో ఆర్ఎన్ రవి తీవ్ర జాప్యం చేశారని పలుమార్లు తమిళనాడు సీఎం స్టాలిన్ ఆరోపించారు. 2024లో కే పొన్ముడి దోషిత్వంపై సుప్రీంకోర్టు స్టే విధించినా, ఆయన్ను తిరిగి తమిళనాడు మంత్రివర్గంలోకి తీసుకునేందుకు అనుమతి ఇచ్చేది లేదని గవర్నర్ ఆర్ఎన్ రవి వాదించారు. పలు కేసుల్లో అరెస్టయిన రాష్ట్ర మంత్రి వి.సెంథిల్ బాలాజీని, సీఎం సలహా తీసుకోకుండానే ఆర్ఎన్ రవి డిస్మిస్ చేశారు. అయితే అదే రోజు ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది.

# యుద్ధం ఎఫెక్ట్: సముద్ర మార్గాల్లో చిక్కుకుపోయిన 37 భారత నౌకలు, 1,109 మంది నావికులు

: పశ్చిమ ఆసియాలో అమెరికా, ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ప్రపంచ రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి మూతపడటంతో అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ ప్రాంతాల్లో సుమారు 37 భారత నౌకలు నిలిచిపోయాయి. వీటిలో 1,109 మంది నావికులు ఉన్నట్లు కేంద్ర వర్గాలు తెలిపారు. వీటిలో కొన్ని నౌకలు ముడి చమురు, ాచీ+ని ఇండియన్ పోర్ట్‌లకు రవాణా చేస్తున్నాయి. మరికొన్ని గల్ఫ్ దేశాల నుంచి పెట్రోలియం ఉత్పత్తులను తీసుకొచ్చేందుకు వెళ్తున్నాయి. కాగా, హర్మూజ్ జలసంధి మూసివేయడంతో రవాణాకు పూర్తిగా అంతరాయం కలిగింది. ఈ నేపథ్యంలో, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఆయా కంపెనీలతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని సమీక్షిస్తోంది. భారతీయ నావికుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల పశ్చిమాసియాలో తలెత్తిన ఘర్షణల కారణంగా ముగ్గురు భారతీయ నావికులు మరణించారు.భారత్ తన చమురు అవసరాల్లో ఎక్కువ భాగం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. ఈ క్రమంలో పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ ప్రాంతాల్లో చిక్కుకుపోయిన 37 నౌకల్లో అత్యధిక శాతం ముడి చమురును, ఎల్ఎన్‌జీని తీసుకొస్తున్నాయి. మరికొన్ని నౌకలు పెట్రోలియం ఉత్పత్తులను తీసుకురావడానికి గల్ఫ్ దేశాల వైపు వెళ్తుండగా మధ్యలోనే నిలిచిపోయాయి. ఈ నౌకల రాకపోకలు ఆగిపోవడం వల్ల రాబోయే రోజుల్లో దేశీయంగా ఇంధన ధరలపై ప్రభావం పడే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.సముద్ర మార్గాల్లో తీవ్రతను గమనించిన కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. కేంద్ర షిప్పింగ్, ఓడరేవుల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ



సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నౌకాయాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో క్విక్ రెస్పాన్స్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. ఇది వివిధ అథారిటీల మధ్య సమన్వయం చేస్తూ, నావికులు, వారి కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని ఈ టీమ్ అందించనుంది.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీఎస్) నిరంతరం షిప్పింగ్ కంపెనీలతో టచ్‌లో ఉంటూ నౌకల కదలికలను ట్రాక్ చేస్తుంది. నావికుల కుటుంబాల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను రిక్రూట్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీస్ లైసెన్సీల (ఆర్పీఎల్ఎస్) అందుబాటులోకి తెచ్చారు. ఇదిలా ఉండగా, కేంద్రం నౌకాదళాన్ని కూడా అప్రమత్తం చేసింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో భారత వాణిజ్య నౌకలకు రక్షణ కల్పించేందుకు 'ఆపరేషన్ సంకల్ప్' వంటి చర్యలను వేగవంతం చేసే ఆలోచనలో ఉంది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఇన్ఫర్మేషన్ ఫ్యూజన్ సెంటర్ (×ఖీజ-×ూ=), గల్ఫ్ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు.ఇదిలా ఉండగా, హర్మూజ్ జలసంధి మూసివేయడాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా పరిగణించారు. ప్రపంచ ఇంధన సరఫరాకు కీలక మార్గమైన జలసంధి గుండా ప్రయాణించే చమురు ట్యాంకర్లకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ వాణిజ్యాన్ని, ముఖ్యంగా ఇంధన సరఫరాలో ఎలాంటి ఆటంకం లేకుండా ఉండేందుకు అమెరికా తనసైనిక శక్తిని ఉపయోగిస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. గల్ఫ్ ప్రాంతంలో సముద్ర వాణిజ్యాన్ని కాపాడటానికి అమెరికా తక్షణ చర్యలు చేపడుతుందని ఆయన వెల్లడించారు.యుద్ధం పరిస్థితుల్లో లేదా రాజకీయ అస్థిరత ఉన్న సమయాల్లో రవాణా నౌకలకు సాధారణ బీమా సంస్థలు రక్షణ కల్పించడానికి వెనుకాడతాయి. అయితే, దీన్ని దృష్టిలో ఉంచుకుని అధ్యక్షుడు ట్రంప్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అమెరికా ప్రభుత్వ రంగానికి చెందిన 'యునైటెడ్ స్టేట్స్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డీఎఫ్‌సీ)' ద్వారా గల్ఫ్ ప్రాంతంలో ప్రయాణించే అన్ని నౌకలకు 'పొలిటికల్ రిస్క్ ఇన్సూరెన్స్' అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## రూ.35,000 లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన జీహెచ్ఎంసీ అధికారి

జీహెచ్ఎంసీ అధికారి ఒకరు ఏసీబీకి చిక్కారు. సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలోని అకౌంట్స్ విభాగంలో ఎగ్జామినర్‌గా పనిచేస్తున్న సూర్యవంశీ సంతోష్ రూ.35 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగి పెన్షన్ ప్రాసెస్ చేయడానికి గాను సంతోష్ రూ.40 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ క్రమంలో కార్యాలయంలో



రూ.35,000 తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.
ఈ సందర్భంగా ఏసీబీ ప్రజలకు సూచన జారీ చేసింది. ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడైనా లంచం అడిగినట్లయితే అవినీతి నిరోధక శాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేసి సమాచారం

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసిన రాజ్యసభ అభ్యర్థులు.





**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. మార్చి 05/**రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారిని అసెంబ్లీ చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థులు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఈసందర్భంగా ఇరువురు అభ్యర్థులకు పుష్ప గుచ్ఛాలు అందించి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 10వార్డు లో అనంతగిరి పల్లి లో పర్యటన చేసిన వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్.అర్ధ సుధాకర్ రెడ్డి.





**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ టౌన్ మార్చి 05/.**వికారాబాద్ మున్సిపల్ పరిధిలో అనంతగిరిపల్లి లో 10వార్డు లో వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి పర్యటన చేశారు. ప్రధానంగా పారిశుద్ధ్యం మంచినీరు విద్యుత్ దీపాలు తదితర అంశాలు కాలనివాసులను అడిగి తెలుసుకున్నారు. అప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బందీ పరిస్థితిని వివరించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




PM SHRI ZPHS Boys Narsapur పాఠశాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో Career Guidance□ Socio Emotional Wellbeing□ E□pert Talk□ Girl Child Empowerment Role Model Interaction కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో Psychologist □ Life Skill Trainer □ Samath Kumar Life Coach □ Skill Trainer □ Naveen Kumar నిపుణులుగా పాల్గొని విద్యార్థులకు విలువైన మార్గదర్శనం అందించారుSamath Kumar గారు విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, భావోద్వేగ నియంత్రణ, ఒత్తిడి నిర్వహణ మరియు సానుకూల ఆలోచన విధానం గురించి అవగాహన కల్పించారు. చదువు సమయంలో ఎదురయ్యే ఒత్తిడి మరియు ఆందోళనలను ఎలా నియంత్రించుకోవాలో వివరించారు. విద్యార్థులు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.Naveen Kumar గారు విద్యార్థులకు ఋతీవవతీ +బఱఋఱఅషవ పై అవగాహన కల్పిస్తూ భవిష్యత్‌లో ఉన్న వివిధ కెరీర్ అవకాశాలు, కోర్సులు మరియు నైపుణ్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యార్థులు తమ ఆసక్తి, ప్రతిభలను గుర్తించి సరైన కెరీర్ దిశగా ముందుకు సాగాలని సూచించారు. అలాగే క్రమశిక్షణ, సమయపాలన మరియు పట్టుదల విజయానికి కీలకమని తెలిపారు.ఈ సందర్భంగా Girl Child Empowerment పై మాట్లాడుతూ బాలికలు విద్యలో ముందుకు రావాలని, తమ ప్రతిభను వెలికితీసుకుని సమాజ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమానికి వీజూ Tharasing గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సందేశం అందించారు. కార్యక్రమం ఎఘుఞ మీుర్వతీ శ్రీ జష్ట్ర. ఎఱుశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు కెరీర్ అవగాహనతో పాటు సామాజిక మరియు భావోద్వేగ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని తమ భవిష్యత్ లక్ష్యాలపై స్పష్టమైన దృక్పథం పొందారు.


# మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల "కరపత్రం" ఆవిష్కరణ




:జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో గురువారం రోజున స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు అధికంగా చేయాలని కోరుతూ ఆ కళాశాల కరపత్రాన్ని సదరు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య ఆధ్వర్యంలో కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, 2026-2027 విద్యా సంవత్సరంలో విద్యార్థులు కళాశాలలో అధిక సంఖ్యలో అడ్మిషన్లు తీసుకోవాలని, అందుకోసం కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటేనే కళాశాల దినదినాభివృద్ధి చెందుతుందని, అందుకోసం కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బందిపై ఆధారపడి ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య స్పష్టంగా పేర్కొన్నారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న మాట్లాడుతూ, కళాశాల అభివృద్ధి కోసం తమ సహాయ సహకారాలను ఎల్లవేళలా అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ మనోజ్ కుమార్, లెక్చరర్లు అంజయ్య, శ్రీకాంత్, సత్య శోధన్ లతోపాటు బోధనేతర సిబ్బంది లక్ష్మినారాయణ, బాబు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు ఉపాధ్యాయులతోనే సాధ్యం -ఎంపీ అరవింద్









కోరుట్ల జవహర్ నవోదయ విద్యాలయం మొదటి వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అరవింద్ ధర్మపురి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు ఉపాధ్యాయులతోనే సాధ్యమని అందుకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు వ్యవహరించాలని సూచించారు. మొదటగా నవోదయ విద్యాలయం కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము , పసుపు బోర్డ్ చైర్మన్ మరియు పుర ప్రముఖులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ధరూర్ లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్





జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ :జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకున్న కొత్తపల్లి లింగంఉప్రణీత దంపతుల గృహప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని ప్రారంభించారు.

అనంతరం ఆడబిడ్డకు కానుకగా ఎమ్మెల్యే చీర అందజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కొలుగురి దామోదర్ రావు, సర్పంచ్ శీలం సురేందర్, ఉప సర్పంచ్ బాలే శ్రీనివాస్, ఎంపీఓ వాసవీ, కార్యదర్శి అజయ్, మాజీ సర్పంచులు ప్రభాకర్, మల్లేశం, సర్పంచులు గోడిసెల గంగాధర్, సంగేపు మహేష్, మాజీ ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు, అర్బన్ మండల మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుండి 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక, కోరుట్ల మున్సిపల్ ఆవరణలో శ్రమదానం



: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా పట్టణంలోని 33 వార్డులలో వివిధ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు. గురువారం మున్సిపల్ ఆవరణలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్, మున్సిపల్ కమిషనర్ రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, కౌన్సిలర్లు చిట్యాల లక్ష్మీనారాయణ, తెడ్డు విజయ్ మరియు మున్సిపల్ సిబ్బంది తో కలిసి శ్రమదానం చేశారు.



తెలంగాణ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా అభిషేక్ సింగ్వి, వేం నరేందర్ రెడ్డి మొదటి సెట్ నామినేషన్లు దాఖలు చేశారు.
నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విప్ అది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో పాటు మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు & టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ అటవీ ప్రాంతంలో అగ్ని మంటలౌ కాలిపోతున్న అడవులు



జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ :జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల పరిధిలోని అటవీశాఖ ప్రాంతంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఎండాకాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అడవిలో ఎండిపోయిన ఆకులు, పొదలు మంటలు అంటుకుని విస్తృతంగా కాలిపోతున్నాయి.అడవిలో ఒక్కసారి మంటలు చెలరేగడంతో పొదలు, ఎండిన ఆకులు వేగంగా కాలిపోతూ అగ్ని మరింత విస్తరిస్తున్న దృశ్యాలు స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అడవుల్లో ఏర్పడిన ఈ అగ్ని ప్రమాదం కారణంగా చెట్లు, చిన్న మొక్కలు, అడవి జీవాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు.అటవీ ప్రాంతంలో మంటలు వ్యాపిస్తున్నప్పటికీ తక్షణ చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులను స్థానికులు కోరుతున్నారు. అడవులు ప్రకృతికి ప్రాణాధారం కావడంతో వాటిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు.అడవుల్లో ఎవరైనా నిర్లక్ష్యంగా మంటలు వేయడం లేదా చెత్తను కాల్చడం వంటి చర్యలు చేయకూడదని అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు తెలిపారు. వెంటనే అటవీశాఖ అధికారులు స్పందించి మంటలను అదుపులోకి తీసుకుని అడవులను రక్షించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.అడవులను కాపాడితేనే పర్యావరణ సమతుల్యత నిలుస్తుందని, అడవులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానికులు పేర్కొన్నారు.

### వెలిగొండలో సరస్వతమ్మ మృతౌ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జ :బుగ్గరం మండలం వెలిగొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సంతోష్ రావు, వెంకటేశ్వర రావు గారి తల్లి సరస్వతమ్మ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా సరస్వతమ్మ మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సమీండ్ల శ్రీనివాస్, సందీప్ రావు, శరత్ రావు తదితరులు పాల్గొన్నారు.

### చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను కలిసిన రోషం బాలు



పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పైన కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులలో అదిలాబాద్ జిల్లాలోని జైల్లో 16 రోజులు జైలు శిక్ష అనుభవించి ఇటీవలే విడుదలైన సందర్భంగా బాల్క సుమన్ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు, సినీ నటుడు రోషం బాలు తెలిపారు.




## యుద్ధ జ్వాలల్లో కాలిపోతున్న గల్ఫ్.. కోరుకోని దెబ్బకు కూలుతున్న కుబేర సామ్రాజ్యం!



ఒకప్పుడు.. దీపాలు వెలిగించడానికి తిమింగలాల నుంచి తీసే నూనెను వాడేవాళ్లు. రానురాను ఆ నూనె వెరీ కాస్ట్లీ అయింది. ఎడ్విన్ డ్రేక్ అనే అమెరికన్ వ్యాపారికి.. ఆ నూనెకు ఆల్టర్నేటివ్ కనిపెట్టాలనే తపన ఉండేది. కారణం.. అమెరికాలోని పెన్సిల్వేనియాలో అప్పుడప్పుడు నేల నుంచి రాక్ ఆయిల్ ఉబికివస్తుండేది. దాని నుంచి కిరోసిన్ తయారు చేయాలనేది ఆలోచన. ఆ రాక్ ఆయిలే నేటి క్రూడాయిల్. దాని కోసం చేసిన అన్వేషణలో.. 1859లో 21 మీటర్ల లోతులో ఓ చమురు ఊట బయటపడింది. అప్పటి నుంచి తిమింగలాలు బతికిపోయాయి. ప్రపంచం అక్కడి నుంచి ఓ భారీ మార్పును చూసింది. మనిషి చమురు దాహానికి అక్కడే పునాది పడింది. ఆధునిక ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చమురులోనే తడిసిముద్దయింది. అలాంటి సమయంలో వెలుగులోకి వచ్చిందే 'గల్ఫ్'. 1911లో అమెరికా అధ్యక్షుడు విన్‌స్టన్ చర్చిల్‌కు ఓ సందిగ్ధావస్థ ఏర్పడింది. దగ్గర్లో దొరికే బొగ్గుతో నౌకలు నడిపించడం బెటరా.. ఎక్కడో సుదూరాన పర్షియాలో ఉన్న చమురు వాడడం బెటరా అని..! చర్చిల్ చమురుకే ఓటు వేశారు. అలా.. గల్ఫ్‌లో అడుగుపెట్టింది అమెరికా. అప్పటి నుంచి చమురు కోసం ఎన్ని ఎత్తులో, ఎన్నెన్ని కుయుక్తులో.. బట్.. అమెరికాకు ఉన్న చమురు దాహమే గల్ఫ్‌ను ఈ స్థాయికి నడిపించింది. ఒకరకంగా గల్ఫ్ పుట్టుకకు కారణమైంది. అక్కడి ఇసుక నేలలో నల్ల బంగారం పడిందంటే కారణం.. అమెరికా చమురు దాహం కూడా కారణమే. ఇప్పుడు అదే గల్ఫ్.. అమెరికా ఆయిల్ దాహం కారణంగా మండిపోతోంది. అసలు.. గల్ఫ్ ప్రస్థానం ఎలా మొదలైంది, ఎలా ఎదిగింది, ఎలా తగలబడుతోంది? తెలుసుకుందాం..ఇరాన్ ప్రజలు తమ దేశాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి వచ్చిన గొప్ప అవకాశమని అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ అన్నారు. ఇజ్రాయెల్, బహ్రెయిన్, కువైట్, ఖతార్, యూఏఈ, జోర్డాన్, సౌదీ అరేబియా, సైప్రస్.. హోర్ముజ్ జలసంధి మీదుగా వెళ్లే నౌకలను లక్ష్యంగా చేసుకుని దాదాపు పశ్చిమాసియా అంతటా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో ప్రతిదాడులకు దిగింది.

లెబనాన్‌లో ఇరాన్ మద్దతుతో కార్యకలాపాలు సాగించే షియా ముస్లిం మిలీషియా గ్రూప్ హిజ్బొల్లా కూడా ఈ ఘర్షణల్లో పాల్గొంటోంది.లెబనాన్‌లోని తమ స్థావరాల నుంచి ఇజ్రాయెల్‌లోకి రాకెట్లను లాంచ్ చేసింది. దీనికి ప్రతిగా లెబనాన్‌లోని హిజ్బొల్లాను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ కూడా దాడులు చేసింది.ఇరాన్‌తో అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం ఎలా మొదలైంది? ఈ ప్రాంతంపై ఈ యుద్ధం ఎలాంటి ప్రభావం చూపుతుంది? ఎంతకాలం ఈ యుద్ధం కొనసాగనుంది?

1989 నుంచి ఇరాన్‌కు నాయకత్వం వహిస్తున్న అయతొల్లా అలీ ఖమేనీ ఈ దాడుల్లో మరణించారు. ఈ దాడుల తొలి దశలోనే తెహ్రాన్‌లోని ఆయన నివాస కాంపౌండ్ పూర్తిగా ధ్వంసమైంది.

ఇరాన్, అమెరికా, యుద్ధనౌక, సబ్‌మెరైన్, టార్పెడో

"విశాఖ వచ్చి వెళుతున్న ఇరాన్ నౌకను అమెరికా ముంచేస్తే మోదీ మౌనంగా ఉంటారా?" అంటూ విమర్శలు, ఈ ఘటనపై ఇరాన్ ఏమంది?ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలు,

నెతన్యాహు, ట్రంప్, ఖమేనీ

ఖమేనీ అంత్యక్రియలు ఎందుకు వాయిదా వేశారు? కొత్త సుప్రీం లీడర్‌ను ఇంకా ఎందుకు ప్రకటించలేదు?

ఇరాన్‌కు చెందిన పలువురు సీనియర్ రాజకీయ నాయకులు, శక్తిమంతమైన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ)లోని కొందరు నేతలు చనిపోయినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది.వీరిలో ఇరాన్ రక్షణ మండలి కార్యదర్శి, ఐఆర్‌జీసీ కమాండర్ మేజర్ జనరల్ ఉన్నట్లు పేర్కొంది.

అమెరికా-ఇజ్రాయెల్‌లు ఇరాన్‌లో దాడులు ప్రారంభించినప్పటి నుంచి 787 మంది మరణించారని ఇరానియన్ రెడ్ క్రెసెంట్ తెలిపింది.అలాగే, ఇరాన్‌లోని యూఎస్‌కు చెందిన 'హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్ ఇన్ ఇరాన్' (హెచ్ఆర్ఏఎన్ఏ) చెప్పిన వివరాల ప్రకారం.. 176 మంది చిన్నారులతో పాటు 742 మంది పౌరులు మరణించినట్లు తెలిసింది.

శనివారం దక్షిణ ఇరాన్‌లో ఐఆర్‌జీసీ బేస్‌కు సమీపంలోని ఒక పాఠశాలపై అమెరికా, ఇజ్రాయెల్‌లు ప్రాణాంతక దాడి చేశాయని ఇరాన్ ఆరోపించింది.ఈ ఘటనకు సంబంధించిన రిపోర్టులను పరిశీలిస్తున్నట్లు అమెరికా తెలిపింది. మరోవైపు ఆ ప్రాంతంలో ఎలాంటి సైనిక కార్యకలాపాల గురించి తమకు తెలియదని ఇజ్రాయెల్ తెలిపింది.ఇరాన్‌లోని తొమ్మిది ఆస్పత్రులను లక్ష్యంగా చేసుకుని అమెరికా, ఇజ్రాయెల్‌లు దాడులు చేసినట్లు తెహ్రాన్ ఆరోపించింది.అయితే, సమీపంలోని సైనిక స్థావరంపై దాడి చేసిన తర్వాత తెహ్రాన్‌లో ఒక ఆస్పత్రి దెబ్బతిన్నట్లు రిపోర్టులు వచ్చాయని ఇజ్రాయెల్ తెలిపింది. కానీ, ఆస్పత్రి తమ లక్ష్యం కాదని స్పష్టం చేసింది. ఇరాన్‌లో ఇంటర్నెట్ కనెక్టివిటీ కూడా పూర్తిగా తీసేశారు. తమ గగనతలాన్ని మూసేశారు.రాన్ సైన్యం ప్రతిదాడులను కొనసాగిస్తోంది.

ఇరాన్ రాజధాని, మరికొన్ని ప్రాంతాలపై అమెరికా, ఇజ్రాయెల్‌లు ఆదివారం మరిన్ని దాడులు చేశాయి. ఇరాన్ నావల్ హెడ్ క్వార్టర్స్ దెబ్బతిన్నట్లు ట్రంప్ తెలిపారు.గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో 11 ఇరాన్ నౌకలను ముంచేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) తెలిపింది. ఆ ప్రాంతంలో ఇరాన్‌కు చెందిన నౌకలేమీ మిగలలేదని చెప్పింది.అమెరికా, ఇజ్రాయెల్‌లు ఎందుకు ఇరాన్‌పై దాడి చేశాయి?ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలు పొందకుండా చూసుకోవడమే తమ ఆపరేషన్ లక్ష్యమని ట్రంప్ అన్నారు."మేం వారి క్షిపణులను ధ్వంసం చేయాలనుకుంటున్నాం. వారి క్షిపణి పరిశ్రమను నేలమట్టం చేస్తాం. అది పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుంది" అని శనివారం ఉదయం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేసిన ఎనిమిది నిమిషాల వీడియోలో ట్రంప్ చెప్పారు."ఆయుధాలు వదిలేస్తే క్షమాభిక్ష కల్పిస్తామని, లేదంటే కచ్చితంగా మరణాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని ఇరాన్ భద్రతాదళాలను ట్రంప్ హెచ్చరించారు. దేశంలోని మతపరమైన పాలనా వ్యవస్థను కూల్చివేసేందుకు సిద్ధంగా ఉండాలని ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపునిచ్చారు. 'మేం దాడులు చేయడం ఆపేసిన వెంటనే మీ ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోండి. అప్పుడు ప్రభుత్వం మీదవుతుంది. తరతరాలుగా ఇది మీకు లభించే ఏకైక అవకాశం కావొచ్చు"అని ట్రంప్ ప్రకటించారు.

అణ్వాయుధ ప్రోగ్రామ్‌పై సరికొత్త ఒప్పందానికి రాకపోతే, సైనిక చర్యలకు దిగుతామని ట్రంప్ కొన్ని వారాల పాటు బెదిరింపులకు పాల్పడిన తర్వాత.. ఎపిక్ ఫ్యూరీ పేరుతో ఈ సైనిక చర్యను చేపట్టారు.తమ అణ్వాయుధ కార్యక్రమాలు పూర్తిగా శాంతియుతమైనవని ఇరాన్ పదేపదే స్పష్టం చేస్తూ వచ్చింది. 'ఇరాన్‌లోని టెర్రరిస్ట్ పాలన' వల్ల ఎదురయ్యే అస్థిత్వ ముప్పును తొలగించేందుకు ఇజ్రాయెల్, అమెరికాలు ఈ ఆపరేషన్‌ను ప్రారంభించాయని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు అన్నారు."ప్రపంచంలో అత్యంత బలమైన నేత డోనల్డ్ ట్రంప్. అమెరికాకు ఏది మంచిదని తాను భావిస్తారో అది చేస్తారు" అని ఫాక్స్ న్యూస్‌తో నెతన్యాహు చెప్పారు.

అమెరికా, ఇజ్రాయెల్ దాడులు "రెచ్చగొట్టేవి, చట్టవిరుద్ధమైనవి, అక్రమమైనవి" అని ఇరాన్ ఆరోపించింది. ఆ దాడులకు ప్రతిగా ఇరాన్ సైతం పశ్చిమాసిలో విస్తృతమైన దాడులు నిర్వహించింది. ఇజ్రాయెల్‌పై.. అమెరికాతో సంబంధం ఉన్న పలు పశ్చిమాసియా దేశాలపై, సైప్రస్‌లోని బ్రిటిష్ సైనిక స్థావరంపై, ఇరాన్ తీర ప్రాంతంలోని నౌకలపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను, డ్రోన్లను ప్రయోగించింది.


టెల్ అవీవ్, ఇతర ప్రాంతాల్లోని ఇజ్రాయెల్ ప్రభుత్వాన్ని, సైనిక స్థావరాలను తాము లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్‌జీసీ తెలిపింది. బీట్ షెమేష్‌లోని ఒక నివాస ప్రాంతంపై క్షిపణి దాడి జరగడంతో తొమ్మిది మంది మరణించారు.సైప్రస్‌లోని బ్రిటిష్ అక్రోటిరి స్థావరంపై డ్రోన్ దాడి జరిగినట్లు యూకే రక్షణ మంత్రిత్వ శాఖ (ఎంఓడీ) ధ్రువీకరించింది. ఈ దాడిలో ఎవరూ మరణించలేదు, గాయపడలేదు.అమెరికా సైనిక స్థావరాలు ఉన్న ఖతార్, బహ్రెయిన్, జోర్డాన్, యూఏఈ, కువైట్‌లను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది ఇరాన్.ఇదే సమయంలో మన్, సౌదీపై కూడా ఇరాన్ దాడులు చేసింది.దుబయ్, దోహా, మనామా వంటి నగరాలతోపాటు గల్ఫ్ వ్యాప్తంగా సోమవారం మరిన్ని దాడులు జరిగాయి. కువైట్‌లోని అమెరికా సైనిక స్థావరంపై, హిందూ మహాసముద్రంలోని నౌకలపై దాడులు జరిపేందుకు 15 క్రూయిజ్ క్షిపణులను వాడినట్లు ఇరాన్ సైన్యం తెలిపింది.దుబయ్‌లోని హోటళ్లతో పాటు పౌరులు నివసించే పలు ప్రాంతాలు, సైనిక స్థావరాలు దెబ్బతిన్నాయి.గల్ఫ్ ప్రాంతాల్లో ఇరాన్ దాడులను ఖండిస్తూ అమెరికా, అరబ్ మిత్ర దేశాలు సంయుక్తంగా ఒక ప్రకటనను విడుదల చేశాయి. ఈ ప్రకటనలో.. 'పౌరులను, దాడులతో సంబంధం లేని దేశాలను లక్ష్యంగా చేసుకోవడం నిర్లక్ష్యపూరిత ప్రవర్తన" అని పేర్కొన్నాయి. కువైట్‌లో మూడు అమెరికా యుద్ధ విమానాలు కూలిపోవడానికి 'ఫ్రెండ్లీ ఫైర్" కారణమని అమెరికా చెప్పింది. ఈ ఘటనలో పైలట్లు క్షేమంగా బయటపడ్డారు.సోమవారం వరకు ఈ సైనిక చర్యలో ఆరుగురు అమెరికా సైనిక సిబ్బంది చనిపోయినట్లు అమెరికా సైన్యం ధ్రువీకరించింది.సోమవారం ఉదయం నాటికి 18 మంది యూఎస్ సైనికులు గాయాల పాలయ్యారని సెంట్‌కామ్ అధికార ప్రతినిధి పేర్కొన్నారు.సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని అమెరికా ఎంబసీపై మంగళవారం తెల్లవారుజామున రెండు డ్రోన్లతో దాడి జరిగినట్లు సౌదీ రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. దీనివల్ల ఈ భవనం స్వల్పంగా దెబ్బతిన్నట్లు తెలిపింది.బహ్రెయిన్, ఈజిప్ట్, ఇరాన్, ఇరాక్, ఇజ్రాయెల్, వెస్ట్ బ్యాంకు, గాజా, జోర్డాన్, కువైట్, లెబనాన్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, సిరియా, యూఏఈ, యెమెన్ నుంచి అమెరికా పౌరులంతా వెంటనే తిరిగి వచ్చేయాలని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ కోరింది.

ఎకానమీపై, ఇంధన ధరలపై ఈ యుద్ధం ఎలాంటి ప్రభావం చూపుతుంది?పశ్చిమాసియాలో అస్థిరత్వం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపడం మొదలైంది. ముఖ్యంగా.. గల్ఫ్‌లోని కీలకమైన ఎనర్జీ ఇండస్ట్రీని లక్ష్యంగా చేసుకోవడం వల్ల మరింత ప్రభావం పడుతుంది.ఇరాన్ డ్రోన్ దాడులు చేయడంతో ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఎల్ఎన్‌జీ కేంద్రాన్ని మూసివేసినట్లు ఖతార్ ప్రభుత్వ ఇంధన సంస్థ తెలిపింది. దీనివల్ల, గ్యాస్ ధరలు 50 శాతం పెరిగాయి.సౌదీ అరేబియాలోనని రస్ తనూరా వద్ద ఆరామ్‌కో సంస్థకు చెందిన చమురు శుద్ధి కేంద్రంపై డ్రోన్ దాడి జరగడంతో ఈ రిఫైనరీని మూసివేసినట్లు ఆ దేశ ఇంధన మంత్రిత్వ శాఖ తెలిపింది.హోర్ముజ్ జలసంధి మీదుగా నౌకలను వెళ్లకుండా చేస్తామని ఇరాన్ హెచ్చరించింది.

# భారతదేశపు పురుషుల జీవితం ఇంత కఠినమా.. ఆశ్చర్యపరుస్తున్న నగ్నసత్యం!

భారతీయ పురుషుడి జీవితం అంటే కేవలం ఒక ప్రయాణం కాదు, అదొక అలుపెరుగని పోరాటం. పుట్టిన దగ్గరి నుండి చివరి శ్వాస వరకు బాధ్యతల మోత మోయడమే తన విధిగా మారిపోయింది. భారతీయ పురుషుడి జీవితం అంటే కేవలం ఒక ప్రయాణం కాదు, అదొక అలుపెరుగని పోరాటం. పుట్టిన దగ్గరి నుండి చివరి శ్వాస వరకు బాధ్యతల మోత మోయడమే తన విధిగా మారిపోయింది. తన ఇష్టాలను చంపుకుని, తన కలలను త్యాగం చేస్తూ కుటుంబం కోసం అహర్నిశలు శ్రమించే ఒక సగటు భారతీయుడి జీవిత చక్రం ఎలా ఉంటుందో, వయసుతో పాటు అతను ఎదుర్కొనే సవాళ్లు ఏంటో లోతుగా చూద్దాం.

బాల్యం నుంచే మొదలయ్యే పరుగు పందెం: ఇక మన భారతదేశం లో ఒక మగపిల్లాడు ఇంట్లో పుట్టిన ఐదేళ్ల నుంచే అతనిపై అంచనాల భారం మొదలవుతుంది. కొందరు మరీ మూడు ఏళ్ల నుండే స్కూల్ కు పంపుతున్నారు ఇక ఆడుకోవాల్సిన వయసులో పుస్తకాల సంచి భుజాన పడుతుంది. ఇక్కడ హాబీలకు, ఆటపాటలకు సమయం ఉండదు, కేవలం ర్యాంకులు, మార్కుల వేటలోనే బాల్యం కరిగిపోతుంది. 15 నుండి 22 ఏళ్ల వయసు వచ్చేసరికి లక్షలాది మందితో పోటీ పడుతూ కాలేజీ సీటు కోసం, ఆపై ఒక మంచి ఉద్యోగం కోసం రాత్రింబవళ్లు కష్టపడాలి. సమాజం, టీచర్లు చూపించే కఠిన వైఖరి,నెంబర్ వన్ కావాలి అంటూ అతన్ని ఒక యంత్రంలా మారుస్తుంది. తనకంటూ ఒక కల ఉన్నా, అది రేపటి కెరీర్‌కు పనికిరాదని తెలిస్తే అక్కడే ఆ కలని పాతిపెట్టేసి మంచి భవిష్యత్ కోసం భరోసా ఇచ్చే దారిలో నడవాల్సి వస్తుంది.త్ పెళ్లి.. పిల్లలు.. బాధ్యతల చక్రబంధం: ఇక 25 ఏళ్లు దాటాక ఉద్యోగం సంపాదించడమే ఆలస్యం, వెంటనే పెళ్లి, సంసారం అనే మరో పెద్ద బాధ్యత ఎదురవుతుంది. ఇక అప్పటి నుంచి అతని జీవితం తనది కాదు. 30 నుండి 50 ఏళ్ల మధ్య కాలంలో భార్య అవసరాలు, పిల్లల చదువులు, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల ఆరోగ్యం.. ఇలా అన్నింటినీ తన భుజాలపైనే మోయాలి. సొంతానికి ఒక చొక్కా కొనుక్కోవాలన్నా పది సార్లు ఆలోచించే సగటు తండ్రి, పిల్లల ఫీజుల కోసం మాత్రం అప్పులు చేయడానికైనా వెనకాడడు. ఈ క్రమంలో తన పాత హాబీలు, పర్యటనలు, చిన్ననాటి సరదాలన్నీ మరుగున పడిపోతాయి.




కుటుంబం చిరునవ్వులో తన ఆనందాన్ని వెతుక్కునే త్యాగశీలిగా అతను మారిపోతాడు.ాశ్రీంశీ =ఝు - డిప్రెషన్ - ప్రాణాలు తీస్తుంది అలుపెరుగని శ్రమ.. నిశ్శబ్ద మరణం: 60 ఏళ్లు దగ్గరపడుతున్నా విశ్రాంతి అన్న మాట అతని డిక్షనరీలో ఉండదు. రిటైర్మెంట్ తర్వాత కూడా పిల్లల సెటిల్మెంట్, మనవళ్ల భవిష్యత్తు అంటూ ఏదో ఒక పని చేస్తూనే ఉంటాడు. ఇక జీవితాంతం ఎండనక, వాననక కష్టపడి సంపాదించినదంతా ఇతరుల కోసమే ఖర్చు చేస్తాడు. అనారోగ్యం వచ్చినా, ఒళ్లు సహకరించకపోయినా "నాకేం కాలేదులే" అని అబద్ధం చెబుతూ బాధ్యతల నుంచి తప్పుకోడు. చివరికి తనకంటూ ఏమీ మిగుల్చుకోకుండా, తన త్యాగాలను ఎవరికీ చెప్పుకోకుండా నిశబ్ధంగా ఈ లోకాన్ని విడిచి వెళ్తాడు.

## ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణంపై భారత్ సంతాపం.. విచారం వ్యక్తం చేసిన విదేశాంగ కార్యదర్శి



ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి పట్ల భారతదేశం సంతాపం వ్యక్తం చేసింది. భారత ప్రభుత్వం తరపున విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయాన్ని సందర్శించి సంతాప పుస్తకంలో సంతకం చేశారు. ఇరాన్ సుప్రీం నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ మృతి పట్ల ఆయన తన విచారం వ్యక్తం చేశారు.ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి పట్ల భారతదేశం సంతాపం వ్యక్తం చేసింది. భారత ప్రభుత్వం తరపున విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయాన్ని సందర్శించి సంతాప పుస్తకంలో సంతకం చేశారు. ఇరాన్ సుప్రీం నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ మృతి పట్ల ఆయన తన విచారం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 28 శనివారం రోజున అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడిలో ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. ఆయన 1989 నుండి ఇరాన్ అగ్ర రాజకీయ నేతగా, మత నాయకుడుగా కొనసాగుతున్నారు. అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడిలో ఖమేనీ సమూహం 30 క్షిపణులతో దెబ్బతింది. ఈ దాడిలో ఆయన భార్య మన్సౌరే ఖోజస్తే బఘెర్జాదే కూడా గాయపడి, చికిత్స పొందుతూ మరణించారు. ఈ దాడుల్లో ఖమేనీ కుటుంబ సభ్యులు పలువురు మరణించారు.ఇరాన్ సుప్రీం నాయకుడు అలీ ఖమేనీ మరణంపై భారత్ అధికారికంగా సంతాపం ప్రకటించింది. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ గురువారం ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయాన్ని సందర్శించి భారత ప్రభుత్వ తరఫున సంతాప పుస్తకంలో సంతకం చేశారు. ఫిబ్రవరి 28న తెహ్రాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడిలో ఖమేనీ మరణించిన నేపథ్యంలో భారత్ నుంచి వచ్చిన తొలి అధికారిక స్పందన ఇదే. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని మోదీ వరుసగా గల్ఫ్ దేశాల నేతలతో సంప్రదింపులు కొనసాగిస్తున్నారు. మంగళవారం ఒమన్ సుల్తాన్ హైథమ్ బిన్ తారిత్‌తో, కువైట్ యువరాజు షేఖ్ సబాహ్ అల్-ఖాలిద్ అల్-హమద్ అల్-ముబారక్ అల్-సబాహ్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా దేశాల్లో జరిగిన దాడులపై ఆందోళన వ్యక్తం చేయడంతో పాటు అక్కడ నివసిస్తున్న భారతీయుల భద్రత, సంక్షేమంపై చర్చించారు.తర్వాత ఖతార్ అమీర్ షేఖ్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీతో కూడా ప్రధాని మాట్లాడారు. ఖతార్‌పై జరిగిన దాడులను ఆయన ఖండించగా, అక్కడి భారతీయుల భద్రత, సంక్షేమానికి ఖతార్ ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలి రోజుల్లో ప్రధాని మోదీ యూఏఈ, ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, జోర్డాన్, బహ్రెయిన్, ఒమన్, కువైట్, ఖతార్ దేశాల నేతలతో కూడా సంప్రదింపులు జరిపారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో గల్ఫ్ దేశాలతో దౌత్య సంబంధాలను కొనసాగించడంలో భాగంగానే ఈ సంప్రదింపులు జరిగాయని అధికారులు తెలిపారు. గల్ఫ్ దేశాల్లో పెద్ద సంఖ్యలో భారతీయులు నివసిస్తూ ఉద్యోగాలు చేస్తున్నందున వారి భద్రతను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం పరిణామాలను నిశితంగా గమనిస్తూ ప్రాంతీయ నేతలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తోంది.

## అయ్యో భగవంతుడా.. భారత్‌లో ఏటా 6లక్షల చిన్నారుల్లో పుట్టుకతోనే లోపాలు..



దేశంలో పుట్టే బిడ్డల ఆరోగ్యానికి సంబంధించి.. ఆందోళన చెందే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది చిన్నారులు పుట్టుకతోనే వివిధ రకాల అనారోగ్య సమస్యలతో జన్మిస్తున్నారు అని తాజా అధ్యయనం వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా పుట్టుకతో వచ్చే లోపాల వల్ల జరిగే మరణాల్లో 16 శాతం వాటా భారత్‌దే కావడం ఆందోళన కలిగించే విషయంగా పేర్కొంటున్నారు.దేశంలో పుట్టే బిడ్డల ఆరోగ్యానికి సంబంధించి.. ఆందోళన చెందే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది చిన్నారులు పుట్టుకతోనే వివిధ రకాల అనారోగ్య సమస్యలతో జన్మిస్తున్నారు అని తాజా అధ్యయనం వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా పుట్టుకతో వచ్చే లోపాల వల్ల జరిగే మరణాల్లో 16 శాతం వాటా భారత్‌దే కావడం ఆందోళన కలిగించే విషయంగా పేర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం మన దేశంలో దాదాపు 6 లక్షల మంది పుట్టే పిల్లలు పుట్టుకతో వచ్చే లోపాలతో జన్మిస్తున్నారు. అంటువ్యాధుల వల్ల కలిగే శిశు మరణాలు తగ్గుతున్నప్పటికీ, ఈ శారీరక లోపాల వల్ల సంభవించే మరణాల శాతం పెరుగుతోందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇంత పెద్ద సమస్య ఉన్నా, ఈ బాధితులను ట్రాక్ చేయడానికి లేదా డేటాను విశ్లేషించడానికి మన దేశంలో ఇప్పటికీ జాతీయ స్థాయి రిజిస్ట్రీ లేదు. వాస్తవానికి నవజాత శిశువులు అనారోగ్య సమస్యలతో పురిటిలోనే ఎక్కువగా చనిపోతున్నారని.. ఇంకా చాలా మంది పలు సమస్యలతో బాధపడుతున్నట్లు అధ్యయనం వెల్లడించింది.

గుండె సంబంధిత వ్యాధులు, గ్రహణం మొర్రి, వెన్నెముక లోపాలు, డౌన్ సిండ్రోమ్, జన్యులోపాలు, చూపు, వినికిడి లోపాల తో ఎక్కువ మంది జననిస్తున్నారు. ఈ సమస్యను సీరియస్‌గా తీసుకున్న స్మైల్ ట్రైన్ ఇండియా, బర్త్ డిఫెక్ట్స్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్తంగా ఢిల్లీలో బర్త్ అనోమలీస్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా ను ప్రారంభించాయి. ఇలా జాతీయ స్థాయి రిజిస్ట్రీని ఏర్పాటు చేయడం ద్వారా లోపాలకు గల కారణాలను గుర్తించడం వీలు అవుతుంది. తద్వారా గర్భధారణ సమయంలోనే స్కానింగ్ ద్వారా వీటిని గుర్తిస్తే, చాలా వరకు నయం చేసే అవకాశం ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మెరుగైన సౌకర్యాలు కేవలం నగరాలకే పరిమితం కాకుండా గ్రామాల్లోనూ ఈ చిన్నారులకు వైద్య సదుపాయాలు అందేలా చూడటం వల్ల ఇలాంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చని అంటున్నారు.

పుట్టుకతో వచ్చే లోపాలు శాపం కాదని, సరైన సమయంలో గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించవచ్చని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. వీటన్నింటి కోసం.. ప్రభుత్వం తక్షణమే జాతీయ రిజిస్ట్రీని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు..

# వార్ ఎఫెక్ట్.. భారత్‌కు తప్పని ఇబ్బందులు! గిడ్డంగుల్లో మూలుగుతున్న బియ్యం



ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ పరిస్థితులు భారత బాస్మతి బియ్యం ఎగుమతులను తీవ్రంగా దెబ్బతీశాయి. ఢిల్లీ గిడ్డంగుల్లో 4 లక్షల టన్నుల బియ్యం నిలిచిపోగా, కొన్ని సముద్రం లో చిక్కుకున్నాయి. గల్ఫ్ దేశాలకు ఎగుమతులు ఆగిపోవడం తో బాస్మతి ధరలు 10 శాతం పడిపోయాయి.మధ్యప్రాచ్యంలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులు భారత మార్కెట్లపై ప్రత్యక్ష ప్రభావం చూపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన సుగంధ బాస్మతి బియ్యం ఇప్పుడు ఢిల్లీలోని నయా బజార్ గిడ్డంగుల్లో నిలిచిపోతోంది. ఎగుమతులు దాదాపు పూర్తిగా ఆగిపోయాయి. వ్యాపారులు, రైతులు, ఎగుమతిదారులు, దేశ ఆర్థిక వ్యవస్థపై దీని భారం పడుతోంది. ఎగుమతిదారుల ప్రకారం సుమారు 4 లక్షల టన్నుల బాస్మతి వివిధ ప్రదేశాల్లో నిలిచిపోయింది. కొన్ని సరుకులు సముద్రంలోనే నిలిచిపోయాయి. మరికొన్ని ఓడరేవుల్లో నిలిచాయి. గిడ్డంగుల్లో భారీ నిల్వలు పేరుకుపోతున్నాయి. ఈ సమస్య కేవలం ఇరాన్‌కే పరిమితం కాదని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ఇరాక్, బెహ్రెయిన్, కువైట్, ఖతర్ వంటి గల్ఫ్ దేశాల మార్కెట్లు కూడా ప్రభావితమయ్యాయి.

**ధరల్లో క్షీణత**

ఫిబ్రవరిలో బలమైన డిమాండ్ కారణంగా బాస్మతి ధరలు 5ఉ10 శాతం పెరిగాయి. కానీ యుద్ధం ప్రారంభమైన తరువాత మార్కెట్ క్షీణించింది. గత నాలుగు రోజుల్లోనే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు దాదాపు 10 శాతం పడిపోయినట్లు వ్యాపారులు చెబుతున్నారు. దేశీయ మార్కెట్లో కూడా 5ఉ6 శాతం వరకు ధరలు తగ్గాయి. యుద్ధ పరిస్థితులతో పాటు అమెరికా ఆంక్షల ముప్పు కూడా ఇరానియన్ కొనుగోలుదారుల నుండి చెల్లింపులు స్వీకరించడంపై అనిశ్చితిని పెంచింది. వాణిజ్య నౌకలకు బీమా కవరేజ్ పొందడం కష్టమవడంతో సరుకు రవాణా నిలిచిపోయింది.

భారత బాస్మతి ప్రధానంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పండుతుంది. దేశం మొత్తం బాస్మతి ఎగుమతుల్లో దాదాపు 70 శాతం గల్ఫ్ దేశాలకు వెళ్తుంది. ఇందులో ఇరాన్ ఒక్కటే సుమారు 25 శాతం వాటా కలిగి ఉంది. 2024ఉ25లో భారత్ ఇరాన్‌కు సుమారు రూ.6,374 కోట్ల విలువైన బాస్మతి బియ్యం ఎగుమతి చేసినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ ప్రధాన మార్కెట్ అకస్మాత్తుగా మూసుకుపోవడం వల్ల రైతుల ఆదాయంపై, ఎగుమతిదారుల లాభాలపై, దేశ వ్యవసాయ వాణిజ్య సమతుల్యతపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. పరిస్థితి త్వరగా సాధారణ స్థితికి రాకపోతే, బాస్మతి రంగం దీర్ఘకాలిక సవాళ్లను ఎదుర్కొనాల్సి రావచ్చు.

## యుద్ధం ఎఫెక్ట్.. ఆకాశాన్నంటుతున్న డ్రైఫ్రూట్స్ ధర



గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్తతలు సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతున్నాయి. యుద్ధం కారణంగా ఇరాన్ ఓడరేవులు మూతపడటంతో భారత్‌కు రావాల్సిన డ్రై ఫ్రూట్స్ సరఫరా నిలిచిపోయింది. దీని ప్రభావం ఏలూరు, తణుకు మార్కెట్లపై స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా పిస్తా, అంజీర్, ఖర్జూరం ధరలు భారీగా పెరిగాయి. రానున్న వారాల్లో మరింతగా ధరలు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. గతంలో కేజీ రూ.2000లు పలికిన పిస్తా ధర ఇప్పుడు రూ.2,200లు పలుకుతోంది. కేజీ పిస్తా సాల్ట్ రూ.1100 నుంచి రూ.1300లకు పెరిగింది. అన్నిరకాల డ్రైఫ్రూట్స్ ధరలు ఇప్పటికే పెంచి అమ్ముతున్నారు వ్యాపారులు. ఇరాన్‌లోని బందర్ అబ్బాస్, చాబహార్ ఓడరేవులు మూసివేయడంతో సముద్ర మార్గం ద్వారా జరగాల్సిన దిగుమతులు పూర్తిగా ఆగిపోయాయి. మరోవైపు భారత్-పాక్ ఉద్రిక్తతల వల్ల అఫ్ఘానిస్థాన్ నుండి రావాల్సిన సరుకుపై కూడా ప్రభావం పడింది. ప్రస్తుతం రంజాన్ మాసం కావడంతో పాటు ఉగాది, శ్రీరామనవమి పండుగలు దగ్గర పడుతుండటంతో డ్రై ఫ్రూట్స్ డిమాండ్ పెరిగింది.సరఫరా తక్కువగా ఉండటం, డిమాండ్ ఎక్కువగా ఉండటంతో హోల్‌సేల్ వ్యాపారులు ధరలను పెంచేశారు. రానున్న రోజుల్లో ఈ ధరలు మరిన్ని రికార్డులను సృష్టించే అవకాశం ఉందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాన్-వెజ్ వంటలు, జ్యూస్ సెంటర్లలో వీటి వినియోగం ఎక్కువగా ఉండటంతో సామాన్యులు డ్రై ఫ్రూట్స్ కొనాలంటేనే భయపడుతున్నారు.

## ఈ అలవాట్లు మీకుంటే.. అప్పులపాలు అవ్వక తప్పదు! మందు, సిగరేట్ కంటే డేంజర్




నేటి జీవితశైలిలో ఆదాయం ఉన్నప్పటికీ, తప్పుడు ఆర్థిక అలవాట్లు ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నాయి. ఆదాయానికి మించి ఖర్చు చేయడం, బడ్జెట్ లేకపోవడం, అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోకపోవడం, ఒక అప్పు తీర్చడానికి మరో అప్పు చేయడం వంటివి రుణ భారాన్ని పెంచుతున్నాయి.నేటి వినియోగదారుల జీవితశైలిలో అప్పులు సాధారణంగా మారుతున్నాయి. అయితే ఆదాయం సరిపోతున్నప్పటికీ కొంతమంది వ్యక్తులు తరచూ అప్పుల బారిన పడుతున్నారు. దీనికి ప్రధాన కారణం కొన్ని తప్పు ఆర్థిక అలవాట్లేనని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఆదాయం కంటే ఎక్కువ ఖర్చు చేసే అలవాటు పెద్ద ప్రమాదంగా పరిగణించబడుతోంది. క్రెడిట్ కార్డులు, ఈఎంఐలు సులభంగా లభించడం వల్ల చాలామంది అవసరం లేని వస్తువులపై ఖర్చు చేస్తున్నారు. తర్వాత చూసుకుంటాం అనే భావన అప్పుల భారాన్ని పెంచుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.బడ్జెట్ లేకపోవడం కూడా అప్పులు కావడానికి ఒక ప్రధాన కారణం. నెలవారీ ఆదాయంఉఖర్చులపై స్పష్టమైన ప్రణాళిక లేకుండా ఖర్చు చేస్తే డబ్బు ఎక్కడ పోతుందో తెలియదు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో వెంటనే అప్పు తీసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. అత్యవసర నిధి (ఎమర్జెన్సీ ఫండ్) లేకపోవడం.. అనారోగ్యం, ఉద్యోగ నష్టం, ఆకస్మిక ఖర్చులు వచ్చినప్పుడు పొదుపులు లేకపోతే వ్యక్తులు అప్పులపై ఆధారపడాల్సి వస్తుంది. కనీసం 3ఉ6 నెలల ఖర్చులకు సరిపడ నిధి ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఇంకా ఒక ప్రమాదకర అలవాటు పాత అప్పులు తీర్చకుండానే కొత్త అప్పులు తీసుకోవడం. ఒక రుణాన్ని మరో రుణంతో మూసే విధానం దీర్ఘకాలంలో అప్పుల చక్రంలో ఇరుక్కుపోయేలా చేస్తుంది. అదేవిధంగా పెట్టుబడులపై అవగాహన లేకుండా త్వరగా డబ్బు రెట్టింపు అవుతుందనే ఆశతో ప్రమాదకర స్కీముల్లో డబ్బు పెట్టడం కూడా ఆర్థిక ఇబ్బందులకు దారి తీస్తుంది. నిపుణుల సూచన ప్రకారం, ఖర్చులపై నియంత్రణ, స్పష్టమైన బడ్జెట్, క్రమమైన పొదుపు, బాధ్యతాయుత రుణ వినియోగం ఉంటే అప్పుల సమస్యను చాలా వరకు నివారించవచ్చు. మొత్తంగా ఆదాయం తక్కువ కావడం కన్నా తప్పు ఆర్థిక అలవాట్లే ఎక్కువగా వ్యక్తులను అప్పుల బారిన పడేస్తున్నాయని ఆర్థిక వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# కింగ్ కోబ్రాలు రైళ్లలో ప్రయాణిస్తున్నాయా?



పశ్చిమ కనుమలలోని దట్టమైన అడవులు కింగ్ కోబ్రాల సహజ ఆవాసాలు. అక్కడ వీటికి ఆహారం, నీరు, సురక్షితమైన ఆవాసం దొరుకుతుంది. అయితే, అడవులలో నివసించే కింగ్ కోబ్రాలపై ఒక ఆసక్తికర అధ్యయనం జరిగింది.

సూరత్‌కు చెందిన శాస్త్రవేత్త, రీసర్చర్ హెర్పెటాలజిస్ట్ దికాన్ష్ పర్మార్ ఈ పరిశోధన చేశారు. దేశంలో కింగ్ కోబ్రాలు 'బహుశా రైళ్లలో ప్రయాణిస్తున్నాయి' అని ఈ అధ్యయనం వెల్లడించింది. అయితే, అడవులలో నివసించే కింగ్ కోబ్రాలు రైల్వే ట్రాక్‌లు లేదా రైళ్లలోకి ఎలా చేరుతున్నాయి? ఎందుకు వెళుతున్నాయి?

గోవాకు వెళ్లే అనేక రైల్వే లైన్లు దట్టమైన అడవుల గుండా వెళతాయి. కింగ్ కోబ్రాలు కొన్నిసార్లు ఆహారం లేదా ఆశ్రయం కోసం రైలు పట్టాలు లేదా రైళ్ల వద్దకు వస్తుంటాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అలా, ప్రకృతికి దూరంగా ఇతర ప్రాంతాలకు పాములు చేరుకునే అవకాశం ఉందని, అక్కడ వాటికి ఆహారం లేదా సురక్షితమైన ఆవాసం కష్టతరమతుందని అంటున్నారు. అమెరికా జీవావరణం, దాని పరిరక్షణ, నిర్వహణ అంశాలపై పరిశోధనలను కవర్ చేసే ప్రఖ్యాత జర్నల్ 'బయోట్రోపికా'లో దికాన్ష్ అధ్యయనం ప్రచురితమైంది.

ఈ జర్నల్‌లో పరిశోధన ప్రచురితమవడం శాస్త్రవేత్తలకు కీలకం, ఎందుకంటే ఈ జర్నల్‌లో పరిశోధనలు పబ్లిష్ అయ్యేందుకు లభించే అవకాశం 36 శాతం మాత్రమే.

ఈ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన.. ప్రపంచంలోనే అతి పొడవైన విషపూరిత పాము అయిన కింగ్ కోబ్రా (ఓఫియోఫాగస్ కాలింగా) తెలియకుండానే సుదూర రైళ్లలో ప్రయాణిస్తోందని సూచిస్తోంది. కింగ్ కోబ్రా సంచరించే పరిధి మారుతున్న విధానం దాని జాతి భద్రత, పరిరక్షణకు సవాల్‌గా మారుతుందని ఈ అధ్యయనం చెబుతోంది.

ఇరాన్, అమెరికా, యుద్ధనౌక, సబ్‌మెరైన్, టార్పెడో

"విశాఖ వచ్చి వెళుతున్న ఇరాన్ నౌకను అమెరికా ముంచేస్తే మోదీ మౌనంగా ఉంటారా?" అంటూ విమర్శలు, ఈ ఘటనపై ఇరాన్ ఏమంది?ఖమేనీ అంత్యక్రియలు ఎందుకు వాయిదా వేశారు? కొత్త సుప్రీం లీడర్‌ను ఇంకా ఎందుకు ప్రకటించలేదు?

ఆయుధాలు, అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్

ఇరాన్, అమెరికా దగ్గర ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నాయా? యుద్ధం ఎలాంటి మలుపు తిరగనుంది?

జుఅస శీట ఎక్కువమంది చదివినవి

అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందంతో కలిసి గోవాలో, ముఖ్యంగా పశ్చిమ కనుమల మారుమూల అడవులలో ఉండే కింగ్ కోబ్రాలు కనిపించిన గోవాలోని 47 ప్రదేశాలను అధ్యయనం చేశారు దికాన్ష్ పర్మార్. దీని కోసం, బృందం గోవాలోని యానిమల్ రెస్క్యూ స్క్వాడ్ సహాయం తీసుకుంది. ఈ స్క్వాడ్ ఏళ్లుగా పాములు సహా అడవి జంతువుల సంరక్షణ కోసం పనిచేస్తోంది. గోవాలోని యానిమల్ రెస్క్యూ స్క్వాడ్ కోబ్రాలను రక్షించిన 47 ప్రదేశాలను దికాన్ష్ పర్మార్ అధ్యయనం చేశారు. వాటిలో 18 ఉత్తర గోవాలో, మరో 29 దక్షిణ గోవాలో ఉన్నాయి.

దికాన్ష్ పర్మార్ బీబీసీతో మాట్లాడుతూ, "కింగ్ కోబ్రాను జాతీయ సరీసృపంగా పిలుస్తారు. చారలు భిన్నంగా ఉన్నప్పటికీ, భారత్‌లో దానిని ఒకే జాతిగా భావిస్తారు. అయితే, శాస్త్రవేత్తలు ఇతర జాతులు కూడా ఉండవచ్చని సందేహించారు. అందుకే, పశ్చిమ కనుమలలో కనిపించే కోబ్రాను వారు ఓఫియోఫాగస్ కాలింగాగా గుర్తించారు. ఈ పాము రక్షిత జంతువుల జాబితాలోకి వస్తుంది" అని అన్నారు. ఈ కింగ్ కోబ్రా ఎవరినైనా కాటేస్తే, ఆ వ్యక్తి నీళ్లు కూడా తాగలేరని, 'దాదాపుగా వెంటనే చనిపోవచ్చు' అని కూడా అన్నారు. పరిశోధకులు తిరిగిన ప్రదేశాలన్నీ.. రైల్వే స్టేషన్ల సమీపంలో లేదా రైల్వే ట్రాక్‌లకు దగ్గరగా ఉన్నాయని అధ్యయనంలో తేలింది. "గోవాలోని యానిమల్ రెస్క్యూ స్క్వాడ్ 2002 నుంచి 2024 వరకు మొత్తం 120 కింగ్ కోబ్రాలను రక్షించింది. మేం అన్ని ప్రదేశాలను అధ్యయనం చేయగా, వాటిలో 47 పాములు రైల్వేల చుట్టూ ఉన్నాయని కనుగొన్నాం. గోవాలోని ఒక రైల్వే స్టేషన్ పట్టాల దగ్గర ఒకదాన్ని కనుగొన్నాం" అని దికాన్ష్ చెప్పారు. గోవాలోని యానిమల్ రెస్క్యూ స్క్వాడ్ హెడ్ అమృత్ సింగ్ బీబీసీతో మాట్లాడుతూ, "దక్షిణ గోవాలో ఒక రైల్వే స్టేషన్ ఉంది. దాని పేరు చందోర్. కింగ్ కోబ్రా ఉన్నట్లు అక్కడి నుంచి మాకు సమాచారం వచ్చింది. మేం దానిని రక్షించి అటవీ శాఖకు అప్పగించాం. ఆ సమయంలో అది గాయపడి ఉంది. ఆ ప్రాంతంలో సాధారణంగా పాములు కనిపించవు" అని అన్నారు. చందోర్ రైల్వే స్టేషన్‌లో కనుగొన్న కింగ్ కోబ్రా కేసే ఈ అధ్యయనానికి మూలమని పరిశోధకులు అంటున్నారు. జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, "చందోర్ కేసు పర్యావరణపరంగా అనుకూలం కాని అలాంటి ప్రదేశానికి ఆ పాము ఎలా వచ్చిందో లోతుగా పరిశోధన జరిపేలా మమ్మల్ని ప్రేరేపించింది". ఈ రకమైన కింగ్ కోబ్రాలు కర్ణాటకలోని క్యాజిల్ రాక్, దాండేలి టైగర్ రిజర్వ్ అడవుల్లో కనిపిస్తుంటాయి. రైళ్లు గోవాలోకి ప్రవేశించాక, ఈ పాములు దిగుతాయి. గోవా యానిమల్ రెస్క్యూ స్క్వాడ్ 2021 సెప్టెంబర్‌లో వాస్కోడగామా సమీపంలో ఒక కోబ్రాను రక్షించింది. దీన్ని రైల్వే స్టేషన్ నుంచి కేవలం 200 మీటర్ల దూరంలో గుర్తించారు. లోలిమ్, పలోలెం, పెడ్నే రైల్వే స్టేషన్ల చుట్టూ మరో మూడు కోబ్రాలు కనిపించాయి.

దికాన్ష్ ప్రకారం, ఈ ఐదు ప్రదేశాలూ కింగ్ కోబ్రా సహజ ఆవాసాలు కావు. దీని ద్వారా సైంటిస్టులు పాములకు, రైల్వేలకూ మధ్య ఉన్న ఈ 'అద్భుతమైన లింక్'ను గమనించారు. "పాము రైల్వే స్టేషన్‌కు ఎలా వచ్చిందో మేం పరిశోధించాం. ప్రస్తుతం, కర్ణాటక నుంచి గోవాకు వెళ్లే రైళ్లు ఎక్కువగా



కర్ణాటకలోని క్యాజిల్ రాక్ మీదుగా వస్తాయి. ఈ ప్రాంతాలలో దట్టమైన అడవులు ఉన్నాయి, కింగ్ కోబ్రా ఇక్కడ విస్తృతంగా కనిపిస్తుంది" అని దికాన్ష్ పర్మార్ అన్నారు.

"మా బృందం కొత్త 'రైల్వే డిస్పర్సల్ హైపోథిసిస్'ను ప్రతిపాదించింది. అడవులు, కొండ ప్రాంతాల్లోని రైల్వే యార్డుల వద్ద ఎలుకలు లేదా ఇతర కీటకాలను వేటాడే క్రమంలో కింగ్ కోబ్రాలు కొన్నిసార్లు గూడ్సు రైళ్లు లేదా సాధారణ రైళ్లు ఎక్కి ఉండొచ్చని, తెలియకుండానే అవి చాలా కిలోమీటర్ల దూరంలో, ఎక్కడోచోట దిగి ఉండొచ్చని ఇది సూచిస్తోంది" అని అన్నారాయన. ఈ పరిశోధనకు సోషల్ మీడియా పోస్టులు, ఇతర వార్తా కథనాలు సాయపడ్డాయని దికాన్ష్ పేర్కొన్నారు. "మేం పరిశోధన చేసిన ప్రదేశం పాములకు నివాసయోగ్యమైన ప్రదేశం కాదు. ఈ పాము జాతులు సాధారణంగా కర్ణాటక సమీపంలోని అడవులలో నివసిస్తాయి. అయితే, కింగ్ కోబ్రాలు ఎక్కువగా రైల్వే స్టేషన్ పరిసరప్రాంతాల్లోనే దొరికాయి. కాబట్టి, అవి ఏదో ఒక కారణం వల్ల రైలులో గోవాకు చేరుకుని ఉంటాయని చెప్పవచ్చు" అని దికాన్ష్ పర్మార్ చెప్పారు. అంతకుముందు, 2017లో సూరత్ రైల్వే స్టేషన్ వద్ద దికాన్ష్ పర్మార్ ఒక పామును రక్షించారు. ఫొటో క్యాప్షన్,సూరత్ శాస్త్రవేత్త దికాన్ష్ పర్మార్‌తో పాటు ఈ పరిశోధనలో పాల్గొన్న ప్రొఫెసర్ డాక్టర్ హెన్రిచ్ కైజర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డెన్నిస్ రోడర్. రైల్వేల చుట్టూ కింగ్ కోబ్రాలు కనిపించడం వెనుక కారణం కూడా ఆచరణాత్మకంగా నమ్మదగినదేనని పరిశోధకుల బృందం అంటోంది. వారు చెబుతున్నదాని ప్రకారం, వృథాగా పడేసే ధాన్యాలు లేదా పండ్లు లేదా ఇతర ప్యాక్ చేసిన ఆహార పదార్థాల కారణంగా రైల్వేల చుట్టూ ఎలుకల గుంపు ఉంటుంది. ఎలుకలు అక్కడ నివాసం ఏర్పరుచుకుంటాయి. పాములకు అవే ఆహారం. వర్షాకాలంలో, వరదల సమయంలో సురక్షితమైన ప్రదేశం కోసం అవి రైళ్లలో కూడా ఆశ్రయం పొందవచ్చు. కాలిఫోర్నియాలోని విక్టర్ వ్యాలీ కాలేజీలో జీవశాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ హెన్రిచ్ కైజర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డెన్నిస్ రోడర్ (లీబ్నిజ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది అనాలిసిస్ ఆఫ్ బయోడైవర్సిటీ చేంజ్, బాన్, జర్మనీ)లు కూడా ఈ పరిశోధనలో పాల్గొన్నారు. "మేం సాధారణంగా రోడ్లు, రైల్వేలను వన్యప్రాణులకు ఇబ్బందికరంగా, లేదా వాటి ప్రాణాలకు ప్రమాదకరమైన ప్రాంతాలుగా భావిస్తాం. కానీ, వేగంగా రాకపోకలు సాగించే ఈ కారిడార్లు అనుకోకుండా వాటి వాహకాలుగానూ పనిచేస్తాయని ఈ పరిశోధన సూచిస్తోంది" అని హెన్రిక్ బీబీసీతో అన్నారు. "ఈ కింగ్ కోబ్రా అనుకోకుండా రైలెక్కి ప్రయాణించి ఉండవచ్చు లేదా ఆహారం కోసం రైల్వే లైన్ దగ్గరకు వచ్చి ఉండవచ్చు లేదా మరేదైనా కారణంగా రావొచ్చు" అన్నారాయన. "మనుషులు రవాణా సాధనాలు అనుకోకుండా ఈ జీవి కదలికలను ఎలా ప్రభావితం చేస్తాయో ఈ పరిశోధన చూపుతోంది" అని డాక్టర్ డెన్నిస్ రోడర్ బీబీసీతో అన్నారు.

ఈ ప్రశ్నకు డాక్టర్ డెన్నిస్ రోడర్ సమాధానమిస్తూ "కింగ్ కోబ్రాను సంరక్షించాల్సిన అవసరముంది. అవి ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి గూడ్స్ రైళ్లు లేదా ప్యాసింజర్ రైళ్ల ద్వారా ప్రయాణిస్తే వాటికి, మనుషులకూ రెండింటికీ ప్రమాదం. అందువల్ల, ప్రజలకు అవగాహన కల్పించాలి.



# ఖతార్‌పై కొనసాగుతున్న ఇరాన్ దాడులు..

# దోహాలో ఒకేసారి 10 ప్రాంతాల్లో పేలుళ్లు..!








ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ మరణం తర్వాత ఇరాన్ మరింత దూకుడుగా మారింది. ఇజ్రాయెల్ సహా గల్ఫ్ దేశాలపై అతిపెద్ద ప్రాణాంతకమైన క్షిపణి దాడిని ప్రారంభించింది. గురువారం (మార్చి 05) ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు ఇజ్రాయెల్‌తో పాటు దుబాయ్, అబుదాబి, దోహా, మనామాలను కూడా నాశనం చేశాయి. ఇరాన్ యుద్ధంలో మృతుల సంఖ్య మరింత పెరిగింది.

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ మరణం తర్వాత ఇరాన్ మరింత దూకుడుగా మారింది. ఇజ్రాయెల్ సహా గల్ఫ్ దేశాలపై అతిపెద్ద ప్రాణాంతకమైన క్షిపణి దాడిని ప్రారంభించింది. గురువారం (మార్చి 05) ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు ఇజ్రాయెల్‌తో పాటు దుబాయ్, అబుదాబి, దోహా, మనామాలను కూడా నాశనం చేశాయి. ఇరాన్ యుద్ధంలో మృతుల సంఖ్య మరింత పెరిగింది. ఇరాన్‌లో ఇప్పటివరకు 1,230 మంది ప్రాణాలు కోల్పోయారు. లెబానాన్‌లో 77 మంది చనిపోయారు. ఆరో రోజు కూడా ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భీకరదాడులు చేస్తున్నాయి. టెహ్రాన్‌తో పాటు ఇరాన్‌లోని పట్టణాలను టార్గెట్ చేస్తున్నాయి. ఇరాన్ సైతం ధీటుగా సమాధానం ఇస్తోంది. దీన్ని బట్టి చూస్తుంటే, ఇరాన్ యుద్ధం నెలల తరబడి కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇజ్రాయెల్, అమెరికా బలగాలపై తమ దాడులు కొనసాగుతాయని ఇరాన్ ప్రకటించింది.

తాజాగా ఖతార్ రాజధాని దోహాను ఇరాన్ మళ్లీ టార్గెట్ చేసింది. ఆకాశంలో భారీ పేలుళ్లు సంభవించాయి. దోహా ఆకాశంలో వరుసగా భారీ పేలుళ్లు వినిపించడంతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఇరాన్ నుంచి దూసుకొచ్చిన క్షిపణులు, డ్రోన్లను ఖతార్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ విజయవంతంగా అడ్డుకున్నాయి. అయితే, ఇరాన్ దాడిలో అల్ ఉదుద్ ఎయిర్‌బేస్ ధ్వంసమయ్యింది. దోహా ఆకాశంలోనే ఈ క్షిపణులను కూల్చివేస్తుండటంతో.. పెను శబ్దాలు వస్తూ ఆ ప్రాంతమంతా దట్టమైన నల్లటి పొగ అలుముకుంది. అటు యూఏఈపై కూడా ఇరాన్ భీకర దాడులు కొనసాగించింది. అయితే ఇరాన్‌కు చెందిన ఆరు ఖండాంతర క్షిపణులను, 125 డ్రోన్లను కూల్చేసినట్టు యూఏఈ ప్రకటించింది.

## కేంద్ర ప్రభుత్వం బంపర్ ఆఫర్.. గాడిదలు పెంచితే రూ.50 లక్షల సబ్సిడీ..





గంగిగోవు పాలు గరిటడైనను చాలు , కడివెడైన నేమి ఖరము పాలు అన్నారు పూర్వం పెద్దలు.. కానీ ప్రతి దానికి ఒకరోజు వస్తుందని ఇపుడు గాడిదలకు మంచి రోజులు వచ్చాయి. గాడిదలను పెంచి వాటి పాలతో సౌందర్య సాధనాలు తెలుగు రాష్ట్రాల్లో కొందరు తయారు చేస్తున్నారు. ఇక మరికొందరు గాడిదలను ఊరూరు తిప్పుతూ వాటి పాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారు.గంగిగోవు పాలు గరిటడైనను చాలు , కడివెడైన నేమి ఖరము పాలు అన్నారు పూర్వం పెద్దలు.. కానీ ప్రతి దానికి ఒకరోజు వస్తుందని ఇపుడు గాడిదలకు మంచి రోజులు వచ్చాయి. గాడిదలను పెంచి వాటి పాలతో సౌందర్య సాధనాలు తెలుగు రాష్ట్రాల్లో కొందరు తయారు చేస్తున్నారు. ఇక మరికొందరు గాడిదలను ఊరూరు తిప్పుతూ వాటి పాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అయితే గాడిదలను పెంచే వారికి ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. గాడిదలను పెంచితే, కేంద్ర ప్రభుత్వం అక్షరాల 50 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయం అందిస్తుంది. వినడానికి ఇది కొంచెం వింతగా అనిపించినా, ఆశ్చర్యం అనిపించినా ఇది ముమ్మాటికి నిజం. దేశంలో వేగంగా తగ్గిపోతున్న గాడిదల సంఖ్యను పెంచేందుకు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టింది. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ ఉ ఎన్‌ఎల్‌ఏం పథకంలో చేర్చింది.ప్రభుత్వ నివేదికల ప్రకారం, దేశంలో గాడిదల సంఖ్య 60 శాతం వరకు తగ్గిపోయింది. ఈ కొరతను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం గాడిదల పెంపకాన్ని ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా ఎఫ్‌పిఓ అంటే రైతు ఉత్పత్తిదారుల సంస్థ, స్వయం సహాయక బృందాలు, లేదా సెక్షన్ 8 పరిధిలోకి వచ్చే కంపెనీలు.. గాడిదలు, గుర్రాలు, ఒంటెల పెంపకం కోసం దరఖాస్తు చేసుకుంటే, మొత్తం ఖర్చులో 50 శాతం సబ్సిడీ ఇస్తుంది. ఇందులో గరిష్టంగా ఈ సబ్సిడీ మొత్తం రూ.50 లక్షల వరకు ఉంటుంది. అంటే ప్రాజెక్ట్ ఖరీదు ఒక కోటి రూపాయలు అయితే, కేంద్ర ప్రభుత్వం అందులో 50 లక్షల రూపాయల సాయం అందిస్తుంది.2019 పశుగణన ప్రకారం.. భారతదేశంలో గాడిదల సంఖ్య కేవలం 1.23 లక్షలు మాత్రమే ఉంది. జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, యూపీ, మధ్యప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వీటి సంఖ్య ఎక్కువగా ఉంది. అయినప్పటికీ, కొన్ని రాష్ట్రాల్లో గాడిదల సంఖ్య కేవలం 2 నుండి 10 మధ్య మాత్రమే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలోనే గాడిద జాతుల సంరక్షణతో పాటు, వాటి పాల ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.గాడిద పాలను 'ఫుడ్ ఐటమ్'గా గుర్తించాలని ఖీూూ×ని కోరింది. కేంద్ర ప్రభుత్వం కేవలం వ్యక్తులకే కాకుండా, జాతి సంరక్షణ కోసం పనిచేసే రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా భారీగా నిధులు కేటాయిస్తోంది. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం గాడిదలు, గుర్రాలు లేదా ఒంటెల సంరక్షణ కోసం పనిచేస్తే కేంద్రం రూ.10 కోట్ల వరకు సాయం అందిస్తుంది. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ 2015లో ప్రారంభమైంది. దీని కింద బ్రీడింగ్ సెంటర్లు, పశు జాతి అభివృద్ధి, పెంపకంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. పెట్టుబడిలో సగం భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ నిరుద్యోగులకు, రైతులకు నూతన ఉపాధి అవకాశాలను ఈ మిషన్ కల్పిస్తోంది.

## నదిలో కుప్పలు తెప్పలుగా తేలుతూ కనిపించిన ఆధార్ కార్డులు.. ఇంతకీ ఎవరి పని?





కర్ణాటకలోని మంగళూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని నది ఒడ్డున ఆధార్ కార్డుల కుప్పలు తెప్పలుగా కనిపించాయి. నది ఒడ్డుకు వచ్చిన సందర్శకులు కార్డులు చెల్లాచెదురుగా పడి ఉండటాన్ని గమనించి పంచాయతీ అధ్యక్షుడికి సమాచారం అందించారు. దీంతో చెరువు వద్దకు చేరుకున్న పంచాయతీ సిబ్బంది అక్కడి నుండి వందలాది ఆధార్ కార్డులను సేకరించారు.కర్ణాటకలోని మంగళూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని నది ఒడ్డున ఆధార్ కార్డుల కుప్పలు తెప్పలుగా కనిపించాయి. నది ఒడ్డుకు వచ్చిన సందర్శకులు కార్డులు చెల్లాచెదురుగా పడి ఉండటాన్ని గమనించి పంచాయతీ అధ్యక్షుడికి సమాచారం అందించారు. దీంతో చెరువు వద్దకు చేరుకున్న పంచాయతీ సిబ్బంది అక్కడి నుండి వందలాది ఆధార్ కార్డులను సేకరించారు. పోస్టల్ శాఖ సరైన చిరునామాల లేనివారి ఆధార్ కార్డులను అందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఫరంగిపేట, పుదు గ్రామంలోని నేత్రావతి నది ఒడ్డున వందలాది ఆధార్ కార్డులు కనిపించాయి. సమాచారం అందుకున్న వెంటనే పంచాయతీ అధ్యక్షుడు సంఘటనా స్థలానికి చేరుకుని స్థానిక నివాసితులతో కలిసి నది ఒడ్డున ఉన్న ఆధార్ కార్డులను సేకరించారు. ఈ సంఘటనపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పోస్టల్ శాఖ ఆధార్ కార్డులను సరైన చిరునామాలకు అందించడం లేదని, అందుకే ఈ కార్డులు నది ఒడ్డున వదిలివేశారని ఆరోపించారు.నేత్రావతి నది ఒడ్డున వందలాది మంది గ్రామస్తుల పోస్ట్ కార్డులు కూడా కనిపించాయి. తమ చిరునామాలు, పేర్లు మార్చడానికి డబ్బు చెల్లించిన గ్రామస్తులు తమ కొత్త కార్డులు వచ్చే వరకు వేచి చూస్తున్నారు. కానీ ఇప్పుడు అవన్నీ నదిలో తేలుతూ కనిపించాయి. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన జరిగిందని మండిపడుతున్నారు. నిందితులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటన మార్చి 3న జరిగింది. ఈ సంఘటన తర్వాత, గ్రామస్తులు పోస్టల్ శాఖపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే యు.టి. ఖాదర్, యుఐడిఎఐ ప్రాజెక్ట్ మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నది ఒడ్డున ఇంత పెద్ద సంఖ్యలో ఆధార్ కార్డులు కనుగొనటానికి కారణం ఏమిటి? దీనికి ఎవరు బాధ్యులు అని ఆయన నిలదీశాడు. దీంతో ఆయన దర్యాప్తునకు ఆదేశించారు.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹1,60,750.00 | ₹1,62,750.00 |
| ముంబయి | ₹1,59,785.00 | ₹1,58,785.00 |
| న్యూఢిల్లీ | ₹1,59,895.00 | ₹1,58,895.00 |



# వ్యాపారం

## మరోసారి వెండి బరస్ట్.. త్వరలో పేలనున్న పెద్ద బాంబ్.. కొనుగోలుదారులకు అలర్ట్



ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధంతో పసిడి ధరలు అస్థిరతతో కొనసాగుతున్నాయి. యుద్ధం మరికొన్ని రోజుల పాటు కొనసాగే అవకాశముంది. దీని ప్రభావంతో రానున్న కొద్ది రోజుల్లో పసిడి ధరలు పెరిగే అవకాశముందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వెండి మరోసారి బరస్ట్ అవుతాయంటున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం, పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులతో బంగారం ధరల్లో అస్థిరతత కొనసాగుతోంది. గత ఆరు రోజులుగా యుద్ధం కొనసాగుతూనే ఉండగా.. గురువారం ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులను మరింత తీవ్రతరం చేసింది. అదే స్థాయిలో ఇరాన్ కూడా తిప్పికొడుతోంది. దీంతో అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో స్టాక్ మార్కెట్లు నష్టాల బాట పట్టాయి. ఇక పసిడి ధరల ఊపు కూడా ప్రశ్నార్థకంగా మారింది. గోల్డ్ రేటు దాదాపు 1.5 శాతం పెరగ్గా.. వెండి ధరలు 3 శాతం పెరుగుతున్నాయి. ప్రస్తుతం బంగారం ధరలు శాంతించినప్పటికీ.. యుద్ధం ఇలాగే కొనసాగితే ధరలు పెరగొచ్చని నిపుణులు చెబుతున్నారు. త్వరలో బంగారం, వెండి ధరల్లో పెరుగుదల నమోదు కావొచ్చని అంటున్నారు.

వెండి రూ.3 లక్షల మార్క్..?

రాబోయే రోజుల్లో వెండి ధరలు రూ.3 లక్షలకు చేరుకోవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇక బంగారం రూ.1.80 లక్షలకు చేరుకోవచ్చని అభిప్రాయపడుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం, సిల్వర్ ధరల్లో పెరుగుదల నమోదవుతోంది. ప్రస్తుతం రూ.2.95 లక్షల వద్ద వెండి ట్రేడవుతుండగా.. రేపు, మాపో మూడు లక్షలకు చేరుకోవచ్చని అంటున్నారు. ఇటీవల 3 లక్షలు దాటగా.. ఇటీవల కాస్త తగ్గింది. ప్రస్తుతం రూ.2.90 లక్షల మార్క్ వద్ద ఊగిసలాడుతుండగా.. అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొనడంతో రూ.3 లక్షలను దాటొచ్చని అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా గందరగోళ పరిస్థితుల క్రమంలో ఈ సంవత్సరం ఇప్పటివరకు అంతర్జాతీయంగా స్పాట్ బంగారం ధరలు ఇప్పటివరకు 19 శాతం పెరిగాయి. ఇక వెండి ధరలు ఈ ఏడాదిలో ఇప్పటివరకు 16 శాతం పెరిగాయి.ఇక ప్లాటినం ధరలు కూడా పెరుగుతున్నాయి. అమెరికా డాలర్ గత కొంతకాలంగా పెరుగుతోంది.

## ఏసీ వాడుతున్నా కరెంట్ బిల్లు తక్కువ రావాలా? అయితే ఇలా చేయండి!



వేసవిలో ఏసీ వాడినా కరెంటు బిల్లు తగ్గించుకోవడం సాధ్యమే. సరైన ఉష్ణోగ్రత (24-26ళీజ) సెట్ చేయడం, ఫిల్టర్లు శుభ్రం చేయడం, కిటికీలు మూసి ఉంచడం, సీలింగ్ ఫ్యాన్ ఉపయోగించడం వంటివి పాటించాలి. ఇన్వర్టర్ ఏసీలు, 5-స్టార్ రేటింగ్ మోడల్స్ ఎంచుకోవడం ద్వారా గణనీయంగా విద్యుత్ ఆదా చేయవచ్చు.వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉండటంతో చాలా కుటుంబాలు ఏసీలపై ఆధారపడుతున్నాయి. అయితే ఏసీ వాడితే కరెంట్ బిల్లు భారీగా వస్తుందనే భయం చాలామందిలో ఉంది. కానీ కొన్ని సాధారణ జాగ్రత్తలు పాటిస్తే ఏసీ వాడుతూ కూడా విద్యుత్ బిల్లును గణనీయంగా తగ్గించుకోవచ్చు. ఏసీ టెంపరేచర్‌ను 24ఉ26 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉంచడం ఉత్తమం. చాలామంది 18 లేదా 20 డిగ్రీల వరకు తగ్గిస్తారు. దీని వల్ల కంప్రెసర్ ఎక్కువ సమయం పనిచేసి విద్యుత్ వినియోగం పెరుగుతుంది. ప్రతి 1 డిగ్రీ తగ్గించినా బిల్లు 5ఉ7 శాతం పెరిగే అవకాశం ఉంది.ఏసీ ఫిల్టర్లను నెలకు కనీసం ఒకసారి శుభ్రం చేయాలి. దుమ్ము పేరుకుపోతే గాలి ప్రవాహం తగ్గి యంత్రం ఎక్కువ శ్రమపడుతుంది. దీని వల్ల విద్యుత్ వినియోగం పెరుగుతుంది. అలాగే ఏసీ సర్వీసింగ్‌ను సీజన్ ప్రారంభానికి ముందే చేయించడం మంచిది. గదిలోని కిటికీలు, తలుపులు బాగా మూసి ఉండేలా చూసుకోవాలి. బయట నుంచి వేడి గాలి లోపలికి రాకుండా సీలింగ్ చేయడం వల్ల కూలింగ్ త్వరగా జరుగుతుంది. కర్టెన్లు లేదా బ్లైండ్లు ఉపయోగించడం ద్వారా సూర్యకిరణాల వేడిని తగ్గించవచ్చు.ఏసీతో పాటు సీలింగ్ ఫ్యాన్‌ను కూడా తక్కువ వేగంతో ఆన్‌లో ఉంచితే గాలి సమానంగా పాకి గది త్వరగా చల్లబడుతుంది. దీని వల్ల టెంపరేచర్‌ను ఎక్కువగా తగ్గించాల్సిన అవసరం ఉండదు. ఇన్వర్టర్ ఏసీలు సాధారణ ఏసీలతో పోలిస్తే 30ఉ40 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తాయి. కొత్తగా కొనుగోలు చేసే వారు 5-స్టార్ రేటింగ్ ఉన్న మోడళ్లను ఎంపిక చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. సరైన వినియోగ అలవాట్లు, సమయానికి నిర్వహణ ఉంటే ఏసీ వాడినా కరెంట్ బిల్లు నియంత్రణలో ఉంచుకోవచ్చు.

# క్రీడలు

## కపిల్ దేవ్‌ను గుర్తు చేసిన బాపూ.. కళ్లు చెదిరే క్యాచ్‌తో 1983 ఫైనల్ సీన్ రిపీట్..!



టీమిండియా ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ అద్భుత క్యాచ్‌తో కపిల్ దేవ్‌ను గుర్తు చేశాడు. డేంజరస్‌గా మారిన ఫిల్ సాల్ట్‌ను పెవిలియన్ చేర్చాడు. ప్రస్తుతం ఈ క్యాచ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. టీ20 వరల్డ్ కప్ 2026 సెమీఫైనల్‌లో టీమిండియా తరపున ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ అద్భుతమైన క్యాచ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ముంబైలోని వాంఖడే (ఔఱఅఎష్ట్రవసవ ర్ఖుఎఱఅబఎ) లో జరిగిన ఈ మ్యాచ్‌లో అతని ఫీల్డింగ్ అభిమానులను 1983 వరల్డ్ కప్ ఫైనల్‌ను గుర్తు చేసింది. ఈ టోర్నమెంట్ మొత్తం భారత జట్టు ఫీల్డింగ్‌పై విమర్శలు వస్తున్నప్పటికీ, సెమీఫైనల్‌లో అక్షర్ పటేల్ అద్భుత ఫీల్డింగ్‌తో అన్ని సందేహాలకు ముగింపు పలికాడు.ఇంగ్లాండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ వికెట్ భారత జట్టుకు మొదటి బ్రేక్ ఇచ్చింది. హార్దిక్ పాండ్యా వేసిన ఓవర్ తొలి బంతికే సాల్ట్ భారీ షాట్ ఆడే ప్రయత్నం చేశాడు.బంతి ఎత్తుగా గాల్లోకి వెళ్లగా, అక్షర్ పటేల్ దానిని సరిగ్గా అంచనా వేసి అద్భుత క్యాచ్ పట్టాడు.అక్షర్ పటేల్ అసలు అద్భుతం తర్వాత జరిగింది. జస్ప్రీత్ బుమ్రా వేసిన స్లో బంతిని హ్యారీ బ్రూక్ ( ) తప్పుగా టైమ్ చేశాడు.

## వరుసగా రెండో హాఫ్ సెంచరీ.. ధోని రికార్డ్ బ్రేక్ చేసిన శాంసన్



సూపర్-8 దశలో వెస్టిండీస్‌పై సంజూ శాంసన్ అజేయంగా 97 పరుగులు చేసి భారత్‌కు కీలక విజయం అందించాడు. ఆ మ్యాచ్‌లో అతని ఇన్నింగ్స్ మ్యాచ్ విన్నింగ్‌గా నిలిచింది. ఇప్పుడు అదే ఫామ్‌ను కొనసాగిస్తూ ఇంగ్లాండ్‌పై సెమీఫైనల్‌లో కూడా వేగంగా అర్ధశతకం పూర్తి చేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను టీమ్‌కు మరోసారి బలమైన ఆరంభాన్ని ఇచ్చాడు.

టీ20 వరల్డ్ కప్ 2026లో అద్భుత ఫామ్‌లో ఉన్న భారత ఓపెనర్ సంజూ శాంసన్ (ఞఖఅయబ ఞఖఎంశీఅ) మరోసారి మెరిశాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో సంజూ శాంసన్ వరుసగా రెండో హాఫ్ సెంచరీ సాధించి టీమ్ ఇండియాకు బలమైన ఆరంభాన్ని అందించాడు. ముంబైలోని వాంఖడే (ఔఱఅఎష్ట్రవసవ ర్ఖుఎఱఅబఎ) లో జరిగిన ఈ కీలక మ్యాచ్‌లో అతను ఆగ్రెసివ్ బ్యాటింగ్‌తో ఇంగ్లాండ్ బౌలర్లపై ఒత్తిడి తీసుకొచ్చాడు.వెస్టిండీస్ మ్యాచ్ తర్వాత మరో అద్భుత ఇన్నింగ్స్..

సూపర్-8 దశలో వెస్టిండీస్‌పై సంజూ శాంసన్ అజేయంగా 97 పరుగులు చేసి భారత్‌కు కీలక విజయం అందించాడు. ఆ మ్యాచ్‌లో అతని ఇన్నింగ్స్ మ్యాచ్ విన్నింగ్‌గా నిలిచింది. ఇప్పుడు అదే ఫామ్‌ను కొనసాగిస్తూ ఇంగ్లాండ్‌పై సెమీఫైనల్‌లో కూడా వేగంగా అర్ధశతకం పూర్తి చేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను టీమ్‌కు మరోసారి బలమైన ఆరంభాన్ని ఇచ్చాడు.

జోఫ్రా ఆర్చర్‌పై దూకుడు..ఇంగ్లాండ్ వేగ బౌలర్ జోఫ్రా ఆర్చర్ (జీశీటతీఖ-ాతీఎష్ట్రవతీ) పవర్‌ప్లేలో సంజూ సామ్‌సన్‌ను పరీక్షించనున్నాడని భావించారు. కానీ సంజూ దూకుడుగా బ్యాటింగ్ చేసి ఆర్చర్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. బంతిని ఫుల్ లెంగ్త్‌లో వేయలేకపోయిన ఆర్చర్‌పై సంజూ భారీ షాట్లు ఆడాడు. ఒక దశలో ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ (ఖుతీతీఎ దీతీశీశీ) సులభమైన క్యాచ్‌ను వదిలేయడంతో సంజూకు ఒక లైఫ్ కూడా లభించింది.

పవర్‌ప్లేలో అద్భుత స్ట్రైక్ రేట్..

పవర్‌ప్లేలో కనీసం 100 పరుగులు చేసిన బ్యాటర్లలో సంజూ స్ట్రైక్ రేట్ 198.21గా ఉంది. ఇది టోర్నమెంట్‌లో రెండో అత్యుత్తమ రికార్డు.

ఈ ఇన్నింగ్స్‌తో సంజూ మరో ప్రత్యేక రికార్డు కూడా సృష్టించాడు. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచ్‌లలో భారత వికెట్‌కీపర్ చేసిన అత్యధిక స్కోర్ రికార్డును అతను తన పేరిట నమోదు చేసుకున్నాడు.

ఇది వరకు ఈ రికార్డు ధోని పేరిట ఉండేది. ధోనీ 2007 టీ20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాపై 36 పరుగులు చేశారు. ఇప్పుడు సంజూ ఆ రికార్డును అధిగమించి కొత్త చరిత్ర సృష్టించాడు.

# కపూర్ గాళ్ ఇలాగే ఉంటే కెరీర్ ఖతమ్



శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్ సోషల్ మీడియాలో తనదైన రెబలిజం ప్రదర్శిస్తూ వార్తల్లో నిలుస్తోంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోషూట్ నెట్టింట సెగలు పుట్టిస్తోంది. ముఖ్యంగా తన ఇన్నర్ అందాలను ఎలివేట్ చేస్తూ, బోల్డ్ కట్స్ ఉన్న దుస్తుల్లో ఖుషీ ఇచ్చిన ఫోజులు తనలోని గ్లామర్ యాంగిల్‌ను కొత్తగా ఆవిష్కరించాయి. –ది ఆర్చీస్– సినిమాతో నటిగా పరిచయమైన ఈ బ్యూటీ ఇప్పుడు తనను తాను ఒక పూర్తిస్థాయి కమర్షియల్ హీరోయిన్‌గా ప్రొజెక్ట్ చేసుకోవడానికి ఈ రేంజ్ ఫోటోషూట్లను ఆశ్రయిస్తున్నట్లు కనిపిస్తోంద్. అయితే ఖుషీకి ఎన్ని అవకాశాలు వస్తున్నా, ఇప్పటివరకూ సరైన –లక్– కలిసి రాలేదనే చెప్పాలి. మొదటి సినిమా ఓటీటీ (ఞు) కే పరిమితం అవ్వడం.. అందులో తన నటనకు మిశ్రమ స్పందన రావడం ఖుషీ కెరీర్‌పై ప్రభావం చూపింది. అక్క జాన్వీ కపూర్ ఇప్పటికే బాలీవుడ్‌లో నిలదొక్కుకోగా.. ఖుషీ మాత్రం ఇంకా తనకంటూ ఒక బలమైన ముద్ర వేయడానికి స్ట్రగుల్ అవుతోంది. కేవలం ఇన్‌స్టాగ్రామ్ ఫాలోయింగ్‌ను నమ్ముకుంటే కెరీర్ ముందుకు సాగదని విశ్లేషకులు భావిస్తున్నారు. – చైతూ ఇప్పటికి మెయిన్ గేమ్‌లోకి వచ్చాడా? ఈ క్రమంలో ఈ గ్లామరస్ ఫోటోషూట్లు ఖుషీ కెరీర్‌ను ఎలా కాపాడగలవు? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రస్తుతం ఉన్న ట్రెండ్ ప్రకారం.. మేకర్స్ దృష్టిలో పడటానికి గ్లామర్ షో ఒక సులువైన మార్గంగా మారింది. ముఖ్యంగా యూత్ ఆడియన్స్‌ను ఆకట్టుకోవడానికి.. పెద్ద హీరోల సరసన అవకాశాల కోసం ఇలాంటి ఫోటోషూట్లు ఒక రకమైన విజిటింగ్ కార్డ్ లా పనిచేస్తాయి. ఖుషీ తన రెబలిజం ద్వారా తను కేవలం సాఫ్ట్ రోల్స్ మాత్రమే కాదు.. బోల్డ్ క్యారెక్టర్లు కూడా చేయగలనని దర్శక నిర్మాతలకు సంకేతాలు పంపుతోంది. – ప్రీమియర్ సక్సెస్.. శ్రీవిష్ణు 'మృత్యుంజయ్' టీమ్ ఏమందంటే? కానీ.. చివరగా నటిగా నిలబడాలంటే కేవలం అందచందాలు మాత్రమే సరిపోవు. సరైన కథలను ఎంచుకోవడం, తన నటనను మెరుగుపరుచుకోవడం ఖుషీకి అత్యంత కీలకం. ఈ గ్లామర్ జిమ్మిక్కులు ఒక స్థాయి వరకు క్రేజ్ తెచ్చిపెట్టగలవు కానీ.. బాక్సాఫీస్ వద్ద విజయం సాధించాలంటే పెర్ఫార్మెన్స్ మాత్రమే తనను కాపాడగలదు. మరి ఈ రెబలిజం ఖుషీకి నెక్స్ట్ లెవల్ ఆఫర్స్ తెచ్చిపెడుతుందో లేదో వేచి చూడాలి. కెరీర్ మ్యాటర్ కి వస్తే, నాదనియాన్, లవ్ టుడే చిత్రాలు ఫ్లాపులుగా మిగిలాయి.

# రష్మిక సెకెండ్ ఇన్నింగ్స్ ఎలా ఉండబోతుంది?



నిండు నూరేళ్లు ఆ నవదంపతుల జీవితం సంతోషంగా సాగిపోవాలని ఆశీద్దాం. ఇక రష్మిక కెరీర్ లో సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభమైనట్లే. మొత్తానికి నేషనల్ క్రష్ రష్మికా మందన్నా ఓ ఇంటిదైపోయింది. నటుడు విజయ్ దేవరకొండను ప్రేమ వివాహం చేసుకుని ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టింది. తెలంగాణ ఇంట కోడలవుతానని రష్మిక ఏనాడు ఊహించి ఉండదు. నట జర్నీ లో భాగంగా ఇదంతా అనుకోకుండా జరిగిన ప్రక్రియ. ఏది ఏమైనా ప్రేమించిన చెలికాడుని వివాహం చేసుకుని కొత్త జీవితం ప్రారంభించడం గొప్ప విషయం. నిండు నూరేళ్లు ఆ నవదంపతుల జీవితం సంతోషంగా సాగిపోవాలని ఆశీద్దాం. ఇక రష్మిక కెరీర్ లో సెకెండ్ ఇన్నింగ్స్ కపూర్ గాళ్ ఇలాగే ఉంటే కెరీర్ ఖతమ్ ూంఃజవతీఅంవఎవత్ ఇకపై తన సినీ ప్రయాణాన్ని ఎంత కొత్తగా ప్లాన్ చేస్తుంది? అన్నది ఆసక్తికరం. భర్త కూడా నటుడే కాబట్టి నటిగా రష్మికు ఎలాంటి కండీషన్లు పెట్టడు అన్నది అంతా భావిస్తున్నది. స్వేచ్ఛగా సినిమాలు చేసుకునే వెసులబాటు రష్మికకు ఉంటుంది. అయితే పాత్రల పరంగా రష్మిక ఎంత సెలక్టివ్ గా ఉంటుంది అన్నది కీలకం. పెళ్లికి ముందు రష్మిక వెండి తెరపై ఎంతో బోల్డ్ గా కనిపించింది. గ్లామర్ పాత్రల పరంగా ఏనాడు వెనకడుగు వేసింది లేదు. పూర్తిగా దర్శకుల హీరోయిన్ గానే పనిచేసింది. బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత అక్కడ సంస్కృతికి చాలా సులభంగా అర్దం చేసుకుంది. – శంకర్ ట్రెండ్ సెట్టర్ మిస్సయాడట! అక్కడ సెలబ్రిటీస్ లో మింగిల్ అవ్వడానికి పెద్దగా సమయం తీసుకోలేదు. తనదైన చలాకీ తనంతో నార్త్ హీరోయిన్లతో కలిసి పోయింది. అక్కడ నటించింది కొన్ని సినిమాలే అయినా? ప్రత్యేకమైన ఫాలోయింగ్ ను సంపాదించుకుంది. అయితే బాలీవుడ్ లో ప్రయాణం ఇప్పుడే మొదలైంది. అక్కడ తాను సాధించాల్సింది ఇంకా చాలానే ఉంది. నటిగా అంతిమంగా బాలీవుడ్ లోనే స్థిరపడాలి అన్నది అమ్మడి డ్రీమ్. కానీ టాలీవుడ్ తరహాలో బాలీవుడ్ లో జర్నీ అంత సులభం కాదు. ఎలాంటి నిబంధనలు లేకుండా దర్శకుల హీరోయిన్ గా పనిచేయడం అన్నది చిన్న టాస్క్ కాదు. ూశ్రీంశీ =ముఒ – చైతూ ఇప్పటికి మెయిన్ గేమ్‌లోకి వచ్చాడా? నార్త్ భామలే అక్కడ కల్చర్ ను తట్టుకోలేక వెనుదిరిగిన వారెంతో మంది. ఇలాంటి ఎన్నో విషయాల్ని అక్కడ ఎదుర్కోవాల్సి ఉంటుంది. బెంగుళూరు నుంచి ముంబైకి వెళ్లి అగ్ర హీరోయిన్లగా ఎదిగిన వారు ఐశ్వర్యారాయ్ తర్వాత దీపికా పదుకొణే మాత్రమే. ఆ తర్వాత స్థానంలో రష్మిక నిలవాలంటే ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది.

# బుల్లి తెర దేవత ఇప్పుడు అందాల దేవత





దేవొన్ కా దేవ్ మహాదేవ్ సీరియల్ లో పార్వతి దేవిగా నటించిన సోనారిక భాడోరియా తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. బుల్లి తెర సీరియల్స్ తో పాటు వెండి తెర ద్వారా కూడా ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేసేందుకు ప్రయత్నించింది. కానీ సినిమాలతో ఆమె సక్సెస్ అవ్వలేక పోయింది.ముంబై లో జన్మించిన సోనారిక భాడోరియా సినిమా రంగం కు చెందిన ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ అవ్వడం వల్ల ఎంట్రీ ఈజీగా లభించింది.

కానీ అదృష్టం కలిసి రాకపోవడంతో అమ్మడికి సక్సెస్ లు దక్కలేదు. చేసిన సినిమాలు కొన్ని అయినా కూడా అవి నిరాశ పరచడం తో ఈ మధ్య కాలంలో పెద్దగా సినిమా మరియు సీరియల్స్ లో కనిపించడం లేదు.హీరోయిన్ గా సోనారిక భాడోరియా సినిమాలు చేసినా చేయకున్నా ఇలా సోషల్ మీడియాలో అందాల ఆరబోత చేస్తూ అందరిని అలరిస్తూ ఉంది. ఆకట్టుకునే రూపం ఈ అమ్మడి సొంతం అంటూ పలు సందర్భాల్లో నిరూపితం అయ్యింది. తాజాగా మరోసారి ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతున్నాయి. మంచి ఫిజిక్ తో పాటు ఆకట్టుకునే రూపం ఈ అమ్మడి సొంతం అంటూ మరోసారి నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందాల ముద్దుగుమ్మ.. అందాల దేవత ని సినీ జనాలు పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉంది అంటూ నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు అయినా సోనారిక భాడోరియా కి సినీ ఆఫర్లు వస్తాయో చూడాలి.

# సమంతని రీచ్ కాలేని తమన్నా..!



ఒకప్పుడు అంటే సినిమాల్లో స్పెషల్ ఐటం సాంగ్స్ కోసం ప్రత్యేకమైన డ్యాన్సర్స్ ఉండేవారు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది స్టార్ హీరోయిన్స్ తోనే ఆ స్పెషల్ సాంగ్స్ చేయిస్తున్నారు. స్టార్ హీరోయిన్స్ ఈ స్పెషల్ సాంగ్స్ చేయడం వల్ల సినిమాకు ఎంతోకొంత ప్లస్ అవుతుందన్న భావనతో ఈ సాంగ్స్ వారితో చేయిస్తున్నారు.

అయితే ఈ స్పెషల్ సాంగ్స్ విషయంలో కూడా ఎంత ఆఫర్ ఇచ్చినా చేయనని చెప్పే భామలు ఉన్నారు. ముఖ్యంగా కెరీర్ లో అవకాశాలు కాస్త సన్నగిల్లాయి అనిపించిన ప్రతిసారి ఒక స్పెషల్ సాంగ్ చేసి ఆడియన్స్ ని అలరిస్తున్నారు హీరోయిన్స్. స్పెషల్ ఐటెం సాంగ్స్ విషయంలో హీరోయిన్స్ ఎవరి వెర్షన్ వారిది అన్నట్టుగా ఉంటుంది.స్టార్ క్రేజ్ ఉన్నా సరే అల్లు అర్జున్ పుష్ప 1 లో సమంత ఉ అంటావా మావా అంటూ ఓ ఊపు ఊపేసింది. పాన్ ఇండియా లెవెల్ లో ఈ సినిమా చేసిన హంగామా అంతా ఇంతా కాదు. సమంత స్పెషల్ సాంగ్స్ చేయడం చాలా అరుదు. పుష్ప కి ఆమె స్పెషల్ సాంగ్ సూపర్ హైలెట్ గా నిలిచింది.ఇక తన కెరీర్ మొదటి నుంచి ఓ పక్క స్టార్ హీరోలతో నటిస్తూ మరోపక్క స్పెషల్ సాంగ్స్ చేస్తూ వచ్చింది మిల్కీ బ్యూటీ తమన్నా. సినిమాలైతే ఏంటి సాంగ్స్ అయితే ఏంటి దేనికైనా రెడీ అంటూ తమన్నా తన సత్తా చాటుతూ వచ్చింది.తెలుగుతో పాటుగా కన్నడ తమిళ సినిమాల్లో కూడా స్పెషల్ సాంగ్స్ చేసింది. లేటెస్ట్ గా సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న జైలర్ సినిమాలో కూడా తమన్నా ఒక సాంగ్ తో ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసింది. రజిని జైలర్ సినిమాలో కథానాయిక కూడా తమన్నానే.ఈ సినిమా నుంచి కావాలా సాంగ్ లేటెస్ట్ గా రిలీజైంది. సినిమాలో ఇదొక స్పెషల్ సాంగ్ లానే డిజైన్ చేశారు మేకర్స్. అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందించిన ఈ సాంగ్ జస్ట్ ఓకే అనిపించుకుంది. ఈ సాంగ్ లో తమన్నా ఓ రేంజ్ లో రెచ్చిపోయి నటించింది. ఎ అయితే తమన్నా ఎంత గ్లామర్ షో చేసినా పుష్ప ఉ అంటావా సాంగ్ రేంజ్ లో కావాలా సాంగ్ లేదని ఆడియన్స్ టాక్. ఉ అంటావా సాంగ్ రిలీజ్ అవడమే ఆలస్యం ప్రేక్షకులకు బాగా ఎక్కేసింది. కావాలా సాంగ్ మాత్రం తమన్నా కోసం తప్ప మిగతా ఏ యాస్పెక్ట్ లో మెప్పించలేకపోయారు. ఎలా చూసినా సరే సమంతని రీచ్ అవడంలో తమన్నా వెనకపడ్డదని చెప్పొచ్చు.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.